# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 03 మార్చి 2025


## దేశంలోనే అబకాస్ పోటీలో ఉత్తమ ప్రతిభ

**సుండుపల్లె, మార్చి 02, ప్రభాతవార్త:**



విశ్వం ఎడ్యూటెక్ లాబ్స్ హైదరాబాద్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి అబాకస్ వేదిక్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో సుండుపల్లి వశిష్ట చైతన్య పాఠశాల విద్యార్థి ఓ.పృథ్వీ మొదటి బహుమతిని సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కొండూరు రెడ్డయ్య రాజు ఆదివారం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ అధినేత జయ ప్రకాష్ నారాయణ్ మెమెంటో మరియు 5000/ రూపాయల బహుమతిని చెక్కు రూపంలో అందజేశారు. జయ ప్రకాష్ నారాయణ్ మాట్లాడుతూ తక్కువ సమయంలో విద్యార్థి ప్రజ్ఞా పాటవం ప్రదర్శించి దేశంలో మొదటి బహుమతి సాధించడం అసాధారణం అన్నారు. ఓ.పృథ్వీ అంతర్జాతీయ పోటీ పరీక్షకు ఎంపికయ్యాడు. వశిష్ట చైతన్య పాఠ శాల అధినేత కొండూరు రెడ్డయ్య రాజు మాట్లాడుతూ ఓ. పృథ్వీ దేశంలోనే మొదటి బహుమతి సాధించడం గొప్ప విషయం అని హర్షం వ్యక్తం చేశారు. ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థి పృథ్వీ ని గణిత ఉపాధ్యాయురాలు అరుణ కుమారి, ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర్ రాజు గారిని విశ్వం ఏడ్యూటెక్ లాబ్స్ రాయల సీమ మేనేజర్ ట్రైనర్ ఎం. నాగార్జున గారిని ఉపాధ్యాయ బృందాన్ని,విద్యార్థులను అభినందించారు.

## ప్రజాదర్బార్ అర్జీలను నిర్లక్ష్యం చేయరాదు

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం, మార్చి 2 ప్రబాతవార్త :**



వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజాదర్బార్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తమ నివాసం నందు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి వివిధ సమస్యలపై ప్రజాదర్బార్ కార్యక్రమానికి వస్తుంటారని అధికారులు బాధితుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రజాదర్బార్ అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధ్యతల సమస్యలను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# బార్‌లను తలపిస్తున్న మద్యం దుకాణాలు

- అనుమతి లేకున్నా రూములు తీసి మద్యం తాపిస్తున్న యజమానులు
- మద్యం షాపుల వద్ద మహిళలు నడవాలంటేనే భయపడాల్సిన పరిస్థితి
- అధికారులకు మాముళ్లు
- నిబంధనలు తుంగలో తొక్కుతున్న యజమానులు
- బెల్టుషాపులు నడిపిస్తున్నా పట్టించుకోని అధికారులు

**బద్వేలు, మార్చి 2 (ప్రభాతవార్త):**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మద్యం షాపులను ప్రత్యేకదృష్టితో చూస్తూ నిబంధనలు పెట్టి వాటిని తూ.చ.తప్పకుండా పాటిస్తూ మద్యం విక్రయాలు జరగాలని ఆదేశాలు జారీ చేసి లైసెన్స్‌లు మంజూరు చేశారు. వాటి ప్రకారం మద్యం విక్రయాలు జరగాల్సి ఉండగా వాటినన్నింటిని తుంగలో తొక్కి బద్వేలులో మాత్రం మేము చెప్పిందే జరగాలి, మేము ఎలా విక్రయాలు జరిపినా, ఎలా మద్యం తాపించినా అడిగేవారు ఉండకూడదు అనే లక్ష్యంతో మద్యంషాపుల యజమానులు వ్యవహరిస్తుంటే సంబందిత అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. కేవలం షాపులలో మద్యం తీసుకుని బయటకు వెళ్లి మద్యం సేవించాలి తప్ప దుకాణాల వద్ద తాగడం గాని,తాపించడం గాని జరగకూడదని ఉన్నతాధికారులు నిబంధనలు పెట్టినప్పటికీ బద్వేలులో ఒక్కరు కూడా పాటించకపోగా మద్యం దుకాణాలు బార్లను తలపించేలా విక్రయాలు జరుగుతున్నాయి. ఇక్కడ దారుణమైన విషయం ఏమిటంటే ఉదయాన్నే టీ తాగాల్సిన సమయంలో మద్యం తాగుతూ పలువురు రోడ్డపై ఆటంకాలు కలిగిస్తున్నారు. అంతేగాకుండా రాత్రే మద్యాన్ని షాపుల యజమానులు పక్కన పెట్టి ఉదయాన్నే షాపుల వద్ద విక్రయాలు నిర్వహిస్తున్నారు. షాపుల పక్కనే అనుమతి లేకుండా వేలకు వేలు బాడుగులు కట్టి ఒకఇంటిని తీసుకుని అక్కడ మద్యం విక్రయిస్తూ దాని పక్కన టెంట్లు వేసి సమయం అనే తేడా లేకుండా మద్యం తాపిస్తుంటే అధికారులు మాత్రం అటుపక్కన తొంగిచూసిన పాపాన పోవడం లేదు. ఉదయాన్నే షాపులు తెరిచి రాత్రి సమయం దాటిన తర్వాత కూడా విక్రయాలు జరుపుతున్నా ఏ ఒక్క అధికారి అడిగిన దాఖలాలు లేవు. పట్టణంలో ఉన్న మద్యం షాపుల పక్కనుంచి మహిళలు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడుతోంది. ఇదిలా ఉంటే బైపాస్‌రోడ్డులో రెండు మద్యంషాపుల వద్ద రోడ్లపైన మద్యం సేవిస్తూ పక్కనే షాపు యజమానులు మద్యం తాపిస్తుండడంతో ఎవరైనా మహిళలు అక్కడినుంచి దూర ప్రాంతాలకు వెళ్లేందుకు బస్సుకోసం, ఆటోకోసం ఎదురుచూసినా లేదా నడుచుకుంటూ వెళ్లాలన్నా చెప్పలేని ఇబ్బంది పరిస్థితి. ఇటు ఎక్సైజ్ అధికారులు, అటు పోలీసులు ఏ ఒక్కరూ పట్టించుకోకపోవడంతో మద్యంషాపుల వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ మేము చెప్పిందే వేదం అన్నట్లుగా నిర్వహిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా అడిగితే మాత్రం అధికారులకు మాముళ్లు ఇస్తున్నాం, మమ్మల్ని అడిగేదెవరు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. నిబంధనల విషయంలోగాని, సమయపాలనలోగాని వారు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే నిజంగానే అధికారులు మాముళ్లు తీసుకుని చూసి చూడనట్లు వ్యహరిస్తున్నారా అన్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది. ప్రభుత్వం మద్యం విషయంలో ఒక ప్రత్యేక ప్రణాళికతో గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా నిబంధనలు పాటిస్తూ విక్రయాలు జరుపుతూ ఎవరినీ ఇబ్బంది పెట్టకూడదని నిబంధనలు విధించి వాటి ప్రకారం విక్రయించాలని సూచిస్తే బద్వేలులో మాత్రం అధికారులకు షాపు యజమానులు మాముళ్లు ఇచ్చి షాపుల వైపు ఏ ఒక్కరినీ రానివ్వకుండా చేసి ఇష్టానుసారంగా విక్రయాలు జరపడంపై ప్రజలు మండిపడుతున్నారు. మద్యం విక్రయాలు జరపడం సహజమే అయినా బద్వేలు మాత్రం వాటి అన్నింటికీ విరుద్ధంగా ఏరులై మద్యం పారిస్తూ నిబందనలు తుంగలో తొక్కి విక్రయాలు జరుపుతుంటే చూసి చూడనట్లు వ్యవహరించడం ఏమిటని అధికారుల తీరుపై ఆగ్రహం



వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే బెల్టుషాపుల విషయంలో మాత్రం ఒక అడుగు ముందుకు వేసి యజమానులు గ్రామాలకు,హోటళ్లకు వెళ్లి మద్యం మా షాపునుంచి పంపిణీ చేస్తాం, మీరు విక్రయాలు జరపాలని బెల్టుషాపులను ప్రోత్సహిస్తున్నారు. ప్రభుత్వం బెల్టుషాపులు పెడితే బెల్టుతీస్తామని స్వయంగా ముఖ్యమంత్రి ఆదేశించినా ఇక్కడ మాత్రం వాటన్నింటికి విరుద్ధం. మేం ఏమిచెప్పినా మాదే వేదం చెప్పిందే జరగాలి. లేకపోతే ఎవరిమాట వినం అన్నట్లుగా కళ్లకు కట్టినట్లు వ్యవహరిస్తుంటే అధికారులు చోద్యం చూడడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా నిబంధనల ప్రకారం సమయపాలన పాటించి విక్రయాలు జరపడంతో పాటు బెల్టుషాపులు లేకుండా మహిళలకు ఇబ్బందులు లేకుండా విక్రయాలు జరపాలని ప్రజలు కోరుతున్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, మార్చి 2ప్రభాతవార్త**

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని తమ శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని నేతాజీ సర్కిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి, మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్య మనకు ఎలా జ్ఞానాన్ని ఇచ్చి మెరుగుపరుస్తుందో అదే విధంగా క్రీడలు కూడా మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిస్తాయన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడు పరిపూర్ణతగల మనిషిగా అభివృద్ధి చెందుతారన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులలో దాగివున్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు క్రీడలలో మంచి నైపుణ్యం సంపాదించినట్లయితే ఆ క్రీడాకారుడు వారి ప్రాంతాలలోనే కాకుండ ఎక్కడికి వెళ్ళినా ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. ఈ పోటీలలో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా వచ్చే పోటీలలో గెలుపు లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి, ప్రశంసా పత్రాలు, మెడల్స్ ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.

## పాడి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం విశేష కృషి

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, మార్చి 2: ప్రభాతవార్త**

పాడి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పోస్టర్ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడు రైతులు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం మార్చి 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని పాడి రైతులందరూ తమ పశువులకు ఎటువంటి వైరస్ సోకకుండా తప్పకుండా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలన్నారు. పశు వైద్య సహాయకులు పాడి రైతుల ఇంటి ముంగిటకే వెళ్లి ఈ టీకాలు వేయడం జరుగుతుందని పాడి రైతులు పశుసంవర్ధక శాఖ సిబ్బందికి సహకరించాలన్నారు.

## సైబర్ నేరాల పై అవగాహన మరియు జాగ్రత్తలు



**కమలాపురం మార్చి 02 ప్రభాత వార్త**

సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సిఐ ఎస్.కె. రోషన్ తెలిపారు ఆదివారం సాయంత్రం స్థానిక మూడు రోజులు కూడలి నందు ప్రజలకు దొంగతనాల నిర్మూలన పై జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు దొంగతనాలను అరికట్టేందుకు ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఎస్ఐ ప్రతాప్ రెడ్డి తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కాలనీలు, గ్రామాలలో దొంగతనాల ను అరికట్టేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారనారు. ఎవరైనా ఇంటికి తాళాలు వేసి ఊర్లకు గాని ఇతర ప్రాంతాలకు గాని వెళ్ళేటపుడు సమీప పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడం వల్ల ఇంట్కిపై నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. బంగారు, వెండి తదితర విల్కువైన వస్తువులను బ్యాంక్ లాకర్ లలో భద్రపరచుకోవడం వల్ల దొంగతనానికి ఆస్కారం ఉండదన్నారు. ఇతర ఊర్లకు వెళ్ళేటపుడు పోలీస్ శాఖ ఉచితంగా అందిస్తున్న ఎల్.హెచ్.ఎం.ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు బహిరంగ ప్రదేశాలలో వెళ్ళేటపుడు బంగారు ఆభరణాలు కనిపించకుండా చీర కొంగు కప్పుకోవాలని సూచించారు. చోరీల నిరోధానికి వీలయిన వారు ఇంటి వద్ద సి.సి కెమెరాలు అమర్చుకోవాలని తెలిపారు. సెబర్ నేరాల బారిన పడకుండా పలు జాగ్రత్తగా ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీసులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహన

**సిద్దవటం, మార్చి 2, ప్రభాతవార్త:**

తడి, పొడి చెత్త వేరు చేసే విదానంపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీలు సిద్దవటం, పెద్దపల్లి గ్రామాల్లో ఆదివారం జిల్లా పంచాయతీ అధికారి పర్యటించి తడి చెత్త, పొడి చెత్త వేరు చేయు విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె ఆదివారం సిద్దవటంలో మాట్లాడుతూ పొడి చెత్త, తడి చెత్త ఇంటి వద్దే వేర్వేరుగా చేసి ప్రతి రోజు పురవీధుల్లోకి వచ్చే హరిత రాయబారులకు ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో శుభ్రత పాటించి అంటు వ్యాధులు సోకకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామాల అభివృద్ధి కోసం ఇంటి పన్నులు, నీటి పన్నులు బకాయిలు ఉన్న వారు చెల్లించాలని ఆమె అన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం నిల్వ లేకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజేష్, హరిత రాయబారులు పాల్గొన్నారు.



## బద్వేల్ అభివృద్ధిపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్‌ను కలిసిన కమిషనర్

**బద్వేల్ అర్బన్, మార్చి 2 ప్రభాతవార్త**



నియోజకవర్గ టిడిపి ఇంచార్జి రితీష్ రెడ్డి సూచనల మేరకు ఆదివారం తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే మరియు మునిసిపల్ చైర్మన్ జె.సి.ప్రభాకర్ రెడ్డి ని బద్వేలు మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు బద్వేల్ లో షాపింగ్ కాంప్లెక్స్ మరియు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసే క్రమంలో జె.సి.ప్రభాకర్ రెడ్డి నుండి పలు సలహాలు తీసుకోవడం జరిగిందనీ కమిషనర్ తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఆడి పాడే వయసులో అంతు చిక్కని వ్యాధి, బిడ్డను కాపాడండి సారు..



**సుండుపల్లి, మార్చి 2 , ప్రభాతవార్త :**

మండల పరిధిలో దిగువ గుల్లవాండ్లపల్లి కు చెందిన కొప్పు. పెద్దరెడ్డెయ్య సుజాత ల కుమార్తె కొప్పు జ్యోతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నది గత నాలుగు సంవత్సరాలుగా అంతు చిక్కని వ్యాధితో బాధపడుతుంది. తన తండ్రి చాల రోజుల క్రితం చని పోయినందు వలన తన తల్లి కూలిపనులు చేసుకొంటు బిడ్డలను చదివించు కొంటు ఉండినారు.ప్రస్తుతం తనకు ఆరోగ్యం సరిగా లేక నన్ను చూసుకోడానికి కూలి పనులు కూడ మానేసిందిన్నారు. బంధువుల దగ్గర ఐదు నుంచి ఆరు లక్షల రూపాయలు అప్పు తీసుకొని మద్రాస్, బెంగళూరు మొదలగు హాస్పిటల్లో చూపించి నా తన బిడ్డ ఆరోగ్యం మెరుగు పడకపోవడంతో ఈడుకు వచ్చిన బిడ్డ ఏమోతుంది అని కన్నీరు మున్నీరు గా విలపిస్తుంది. అటు భర్త లేక బిడ్డలను పోషించు కోలేక, అనారోగ్యం తో ఉన్న బిడ్డను బ్రతికించండి సారు అంటూ కన్నీటి పర్యంత మవు తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఐటీ శాఖ మంత్రి లోకేష్ కు తమ బిడ్డకు ప్రాణ బిక్ష పెట్టాలని జ్యోతి తల్లి ప్రాధేయ పడ్డారు.

## టిడిపి కార్యకర్త వారాది దారుణ హత్య

**సంబేపల్లి : మార్చి 2 ప్రభాత వార్త**

తెలుగుదేశం పార్టీ కార్యకర్త తిరుపతి వారాది దారుణ హత్యకు గురి అయ్యాడు. వివరాల్లోకి వెళ్తే సంబేపల్లి మండలం నారాయణరెడ్డి పల్లి గ్రామం ముదినేని వాళ్ళ పల్లెకు చెందిన తిరుపతి వారాధి శనివారం రాత్రి కొత్తగా మంజూరైన కల్వర్టు నిర్మాణం చేపట్టేందుకు కావాల్సిన మెటీరియల్ను సమకూర్చుకొని వాటికి కాపలాగా అక్కడే నిద్రిస్తుండగా అదే అదునుగా భావించిన గుర్తుతెలియని వ్యక్తులు బండరాయితో తలపై బాదిఅతి కిరాతకంగా హత్య చేశారు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హత్య చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలి

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**సంబేపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:**

తిరుపతి వారధిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పోలీసు అధికారులకు సూచించారు. సంబేపల్లి మండలం, మద్దినేని వడ్డిపల్లి గ్రామంలో తిరుపతి వారధి అనే వ్యక్తిని ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు బండరాలతో కొట్టి చంపడం జరిగింది. దీంతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి వారధిని గుర్తు తెలియని వ్యక్తులు బండరాలతో కొట్టి చంపడం చాలా బాధాకరమని ఇలాంటి సంఘటనలు జిల్లాలో తిరిగి పునరావృతం కాకుండా పోలీస్ అధికారులు గట్టి చర్యలు చేపట్టాలన్నారు. తిరుపతి వారిది మృతికి గల కారణాలను వెంటనే గుర్తించి బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ అధికారులు జిల్లాలో హత్యలు, గొడవలు వంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.



## కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించాలి



దువ్వూరు, మార్చి 02, ప్రభాతవార్త:
కస్తూరిబా పాఠశాలల్లో చదువుతున్న విధ్యార్ధినిలు కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించాలని దువ్వూరు ఎస్ఐ వినోద్ కుమార్ అన్నారు. ఈనెల 8వ తేదిన జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా ముందస్థుగా పాఠశాలల్లో చదివే విధ్యార్ధినిలకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో మంచి ఆశయంతో బాలికలకు విద్యను అందించేందుకు కస్తూరిబా పాఠశాలలు ఏర్పాటుచేసిందన్నారు. ఇందులో చదివే విధ్యార్ధులకు మంచి సౌకర్యాలు ఉన్నాయని వాటిని వినయోగించుకొని బాగా చదివి భవిష్యత్తులో మంచి స్ధానాన్ని పొందాలన్నారు. ఈ సంధఋంగా 10వ తరగతి చదివే విధ్యార్ధులకు పరీక్షా సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విధ్యార్ధులు పాల్గొన్నారు.

## చౌక దుకాణాలు పరిశీలన

దువ్వూరు, మార్చి 02, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన దువ్వూరులో పలు గ్రామాల్లోని చౌక దుకానాలను విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆదివారం పరిశీ లించారు. ఈ సంధర్భంగా వారు చౌక దుకాణాలలో వినియోగదారులకు రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలని ఏమైనా పొరపాట్లు జరిగితే చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే కొన్ని చౌకదుకాణ ఎండీయూకు సంబంధించిన పరికరం పనిచేయకపోవడంతో దానిని పనిచేసే విధంగా ఏర్పాట్లు చేశారు. డీలర్లు ప్రతి రోజు చౌక దుకాణాలను తెరిచి 15వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. ఈ తనిఖీలలో ప్రొద్దుటూరు, మైదుకూరు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## సమగ్ర విచారణ చేపట్టాలి

పీలేరు,మార్చి 02ప్రభాతవార్తః



సమాచార హక్కు చట్టం వైఎస్సార్సీపీ నాయకులు మద్దిరాళ్ల మల్లికార్జున గతంలో జరిగిన ఉపాధి హామీ పథకంలో భారీ అవకతవకలు చోటుచేసుకున్న విషయం అందరికి తెలిసిందే. దానిపై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పీలేరు నియోజకవర్గ సమాచార హక్కు చట్టం వైఎస్సార్సీపీ అనుబంధ సంఘం నాయకులు మద్దిరాళ్ల మల్లికార్జున ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ప్రకారం రూరల్ డెవలప్మెంటు పథకంలో భాగంగా ఉపాధిహామీలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆదేశించిన ఆదేశాల మేరకు కాకుండా ఇష్టానుసారం ఉపాధిహామీలో అవకతవకలు జరిగినట్లు రాజంపేట ఎంపీ వెంకట మిథున్రెడ్డి గతంలో ఎన్నో సార్లు అధికారులకు ఫిర్యాదుతోపాటు పత్రికలలో ప్రకటనలు చేయడం జరిగిందని, నియోజకవర్గ పరిధిలో కలికిరి మండలంలో 14 పంచాయతీలలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో అనేక అవకతవకలు జరిగినట్లు సమాచారచట్టంలో తెలిసిందని ఉన్నతాధికారులు పరిశీలించి ఉపాధిహామీ అవకతవకలపై పూర్తి విచారణ జరిపి అవినీతి పరుల భరతం పట్టాలని ఆయన కోరారు.

## నేడు మండలంలో విద్యుత్ అంతరాయం

బ్రహ్మంగారిమఠం, మార్చి 2 ప్రభాతవార్త :
మండలంలోని 33/11కె.వి. 3 సబ్ స్టేషన్ల పరిధిలో వున్న వివిధ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు గమనించ గలరని బ్రహ్మంగారిమఠం విద్యుత్ ఏ.ఈ. రవిశంకర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం మండలంలోని 132/33 కె.వి. సబ్ స్టేషన్ నందు పవర్ ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తులు చేపడుతున్న సందర్బంగా నేడు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బి. మఠం, మల్లేపల్లె, టి.చౌదరివారిపల్లె సబ్స్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, రైతులు,ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది ఈ విషయాన్ని గమనించి మాకు సహకరించ గలరన్నారు. ఈ కార్యక్రమాన్ని బద్వేల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కుళాయప్ప ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఏ.ఈ ఓ ప్రకటనలో తెలిపారు.

## క్రిష్ణమూర్తిని పరామర్శించిన టిటిడి పాలక మండలి సభ్యుడు

రామసముద్రం, మార్చి2, ప్రభాతవార్త
మండలంలోని చంబకూరు గ్రామ పంచాయతీకి చెందిన బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి పై గత నెల ఫిబ్రవరి 25వ తేదీన జరిగిన భౌతిక దాడి సంఘటన సందర్బంగా ఆదివారం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు టిటిడి పాలకమండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, బండి ఆనంద్, మదనపల్లి అసెంబ్లీ కన్వీనర్ భగవాన్, రాష్ట్ర యువమోర్చా అధ్యక్షులు మిట్టా వంశీ క్రిష్ణ తదితరులు క్రిష్ణమూర్తిని చెంబకూరులోని తన నివాసంలో పరామర్శించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆయనపై భౌతిక దాడి చేసినందుకు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని క్రిష్ణమూర్తికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారద రెడ్డి, జర్మన్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, మండల అధ్యక్షులుఇంజం ఆనంద్ కుమార్, నెల్లూరు జిల్లా యువ మోర్చా ఇన్చార్జ్ శ్రీనివాసులు, శేఖర్, వీరకుమార్, చలపతి, సుబ్రహ్మణ్యం, రామన్న, బ్రాహ్మణులు ఆర్యవైశ్య సంఘం నాయకులు, పాల్గొనడం జరిగింది.

## అంగళ్ళ యజమానులు పాత బకాయిలు చెల్లించాలి

బ్రహ్మంగారిమఠం మార్చి 2 ప్రభాతవార్త:
ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ పరిధిలో ఉన్న షాపుల యజమానులు గతంలో ఉన్న పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఆలయ ఫిట్ పర్సన్, శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. బ్రహ్మంగారి ఆలయం పరిధిలో ఉన్న దేవస్థానం సర్వేనెంబర్ 448లో 7 ఎకరాల 18 సెంట్లు లోనిర్మాణం చేసి అంగళ్లకు లీజుకు ఇవ్వడం జరిగిందని గత పాత బకాయిలు 2022 నుండి 2023 వరకు మరియు 2024 నుండి 2025 వరకు పెండింగులో ఉన్న బకాయిలను ఈనెల 10వ తేదీ లోపల చెల్లించాలి అని తెలియజేశారు. చెల్లించకపోతే వారి అగ్రిమెంట్లను రద్దుచేసి బహిరంగంగా వేలం పాటల ద్వారా బయట వ్యక్తులకు ఇవ్వడం జరుగుతుందని దేవదాయ శాఖ కమిషనర్, ఆర్ సి నెంబర్, డి పీ1 / 25030/ 51/2022 తేదీన 26.12.2022 ప్రకారం వారిఆదేశాల మేరకు నోటీసులు కూడా జారీ చేయడం జరుగుతుందని అంగళ్ళ యజమానులుకు ఇచ్చిన గడువు లోపు దేవస్థానం కార్యాలయంలో బాడుగలు చెల్లించి రసీదు పొందవలెను. చెల్లించని ఎడల 2025,2026 సంవత్సరానికి వారికి అగ్రిమెంట్ చేయుటకు మఠం యాజమాన్యం అంగీకరించబడదు. షాపులు హక్కులను కోల్పోతారని, బహిరంగంగా వేలంపాటలు జరిపి వేలంపాటలలో అధికంగా పాటలో పాల్గొన్న వారికి ఇవ్వడం జరుగుతుందని ఆలయ అధికారి తెలియజేయడమైనది.

## డెవలప్మెంట్ అసోసియేషన్ సభ్యునికి ఘన సన్మానం

రైల్వే కోడూరు మార్చి 2 ప్రభాత వార్త



రైల్వేకోడూరు ఆటోనగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో అసోసియేషన్ సభ్యులైన పాలెం భాను కోడూరు పట్టణంలోని లూథరన్ చర్చిలో ఛైర్మన్గా ఎన్నుకొన్న సందర్బంలో ఆదివారం ఆటోనగర్ అసోసియేషన్ ఘనంగా పాలెం బాను ను సన్మానించినట్లు ఆటోనగర్ అధ్యక్షులు మెదురు లోకనాదం ఆచారి తెలిపారు. అదేవిధంగా చర్చి కార్యక్రమాలలో విజయవంతంగా సంఘ సేవ కార్యక్రమాలు మరెన్నో పాలెం భాను చేపట్టాలని ఈ సందర్బంగా ఆటోనగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ సభ్యులు కేజీ ప్రసాద్, మెహబూబ్ భాష, ఎస్వీఎస్ మణి ,గంగాధర్, వి ఎల్ షేట్ , పి జై కృష్ణ, కే హరి తదితరులు చర్చి చైర్మన్ పాలెం భానును పూలమాలలతో ముంచేత్తారు.

# పేదలకు వరం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి



పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి

పీలేరు మార్చి 02 ప్రభాతవార్త:
పీలేరు ప్రాంతీయ ఆసుపత్రి పేదలకు వరంగా మారుతుంది. ఈ ఆసుపత్రి కలికిరి, సోమల, కలకడ, కంభంవారిపల్లి, పులిచెర్ల, సదుం, రొంపిచెర్ల, చిన్న గొట్టిగల్లు, ఎర్ర వారి పాలెం, సుండుపల్లె మండలాల నుంచి వైద్యం కోసం పేద ప్రజలు భారీగా వస్తుంటారు. ఇక్కడైతే అనువజ్ఞులైన వైద్యులతో పాటు అత్యాధునిక వైద్య సేవలు అందుతాయని ముందు నుంచి ప్రజల్లో ఉంది. అందుకు తగ్గట్టుగానే పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ పర్యవేక్షణలో పేదలకు సకాలంలో అత్యాధునికమైన వైద్యం అందుతోంది. పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి కేంద్రంగా 20 మంది వైద్యులు, 130 మంది ఇతర సిబ్బంది నిత్యం ప్రజలకు వైద్య సేవలు అందిస్తుంటారు. 8 ప్రత్యేక విభాగాలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నారు. ఇందులో గుండె సంబంధిత వ్యాధులు గుర్తించడం స్టిమే వైద్యం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేకంగా నిలుస్తోంది. ఇవే కాకుండా చిన్న పిల్లల వైద్య నిపుణులు, బీపీ షుగర్, చెవి ముక్కు గొంతు విభాగం, ప్రత్యేక రక్త నిధి, కేంద్రం స్త్రీల వైద్య విభాగం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నారు. రోజుకు సరాసరి 500 నుంచి 800 వరకు ఓపీలు, రోజుకు 100 నుంచి 150 వరకు ఇన్ పేషెంట్లకు ఈ ఆస్పత్రిలో వైద్య సేవలు పొందుతున్నారు. ప్రతి జబ్బుకు రక్త పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేసి వ్యాధికి తగ్గ వైద్యంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారు. దీంతో చుట్టుపక్కల ప్రజలు భారీ స్థాయిలో ఆసుపత్రిని ఆశ్రయిస్తున్నారు. ముఖ్యంగా అత్యవసర సమయాల్లో వైద్యులు అందించే తీరు అధికారుల నుంచి ఆసుపత్రి ప్రశంసలు అందుకుంటుంది. రాత్రి వేళల్లో డ్యూటీ డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారు. ప్రజలకు సకాలంలో స్పందించి మెరుగైన వైద్యం అందించడంలో పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి ముందు వరుసలో నిలుస్తోంది.

**విభాగాల్లో అత్యవసర సేవలు.**



పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి కేంద్రంగా ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాం. అన్ని విభాగాల్లో అత్యవసర సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయి. రోజుకు సరాసరి ఎనిమిది వందల వరకు ఓపీలు రావడమే ఇందుకు నిదర్శనం. ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి వేలకు వేలు ఖర్చు చేసి వైద్యం చేయించుకోలేని నిరుపేదలు పీలేరు ప్రభుత్వాసుపత్రిని ఆశ్రయించి మెరుగైన వైద్యం పొందాలి.

డాక్టర్ చంద్రశేఖర్ సూపరింటెండెంట్

## రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు

సిద్దవటం, మార్చి 2, ప్రభాతవార్త:
మాచుపల్లి గ్రామంలో వెలసిన శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయ పూజారి సుబ్బరాజు మాట్లాడుతూ అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకాలు ప్రత్యేక అలంకరణతో పూజా కార్యక్రమం నిర్వహించామని మండలంలోని పలు పల్లె గ్రామ మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారన్నారు.

## రూ.10లక్షలతో నిర్మాణం



సిద్దవటం, మార్చి 2, ప్రభాతవార్త:
మండలంలోని మాధవరం-1 గ్రామంలో హిందూ స్మశాన వాటిక మండపం గ్రామ సర్పంచ్ జానకీ రామయ్య ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన కీ.శే.ఉప్పల వెంకటేష్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఉప్పల బాబు, ఉప్పల మోహన్ కుమార్, ఎన్నారై నిధులతో హిందూ స్మశాన వాటిక మండపం రూ.10లక్షల నిధులతో నిర్మించడం గ్రామంలో ఒక మంచి కార్యక్రమంగా గర్వపడుతున్నామన్నారు. పచ్చదనాన్ని పెంచేందుకు స్మశాన వాటికలో మొక్కలు పెంచడం హర్షించదగ్గ విషయమన్నారు. నియోజకవర్గ టీడీపీ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో గత 35 సంవత్సరాలుగా హిందువులకు దహన సంస్కారాలకు హిందూ స్మశాన వాటిక మండపం లేదని ఎంతో మంది ప్రజా ప్రతినిధులు వాగ్దానాలు ఇచ్చారు తప్ప అమలుపరచలేదని నేటికీ ఆ కార్యక్రమం పూర్తయిందని ఒంటిమిట్ట మండలంలో విధులు నిర్వహిస్తున్న టీచర్ ఎం. ఎల్.వెంకట సుబ్బయ్య స్మశాన వాటిక నిర్మాణానికి సలహాలు సూచనలు అందించారన్నారు. గ్రామ సర్పంచ్ జానకీ రామయ్యను పంచాయతీ సెక్రటరీ లక్ష్మీ నరసయ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 30 వార్డు బూతు కన్వీనర్ రామకృష్ణ, టీచర్ ఉప్పల వెంకట సుబ్బయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతర సేవా కార్యక్రమాల్లో వీహెచ్పీ సభ్యులు



గాలివీడు, మార్చి 2(ప్రభాతవార్త):
మండల శాఖ విశ్వహిందూ పరిషత్ సభ్యులు లక్కిరెడ్డిపల్లి అనంతపురం గంగమ్మ జాతరలో వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు అధ్యక్షుడు బుక్కపట్నం హరి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరలో నీటిపొట్లాలను పంపిణీ చేయడం, క్యూలో భక్తులను పంపడం వంటి విధులతో జాతర సజావుగా నిర్వహించడంలో తమ వంతు పాత్ర పోషించడం సంతోషంగా ఉందన్నారు. జాతరలో వాలంటీర్గా సేవలందించడానికి అవకాశం కల్పించిన ఆలయ ఈఓకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మండల వ్యాప్తంగా ధార్మిక కార్యక్రమాలతో పాటు వివిధ సేవా కార్యక్రమాలు విస్తృతం చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఇరగంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిగుంట హరిజనవాడకు మహర్దశ

రైల్వే కోడూరు మార్చి 2 ప్రభాతవార్త



మండలంలోని శెట్టిగుంట హరిజనవాడకు మహర్దశ మొదలైందని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జి కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి అన్నారు. ఆదివారం హరిజనవాడి నందు దాదాపు 24 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వీధికి సిమెంట్ రోడ్ల నిర్మాణంతో పాటు వీధిలైట్లను మోలిక వసతులను త్వంగా ఏర్పాటు చేస్తున్నామని అభివృద్ధిలో హరిజనవాడ అగ్రగామిగా నిలుస్తుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఐదు మండలాలలో అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన కళ్యాన్ల ఆదేశాలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు బాటలు వేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని, చెప్పి మోసం చేయదని ఇదే కూటమి ప్రభుత్వం అని ముక్కా రూపానందరెడ్డి అన్నారు.

## ప్లీనరీ సమావేశాలను విజయ వంతం చేయాలి

వేంపల్లి, మార్చి 02, ప్రభాతవార్త :
ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయ వంతం చేయాలని ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డాక్టర్ దాసరి రవిశంకర్ తెలిపారు ఇందుకు సంబంధించి తమ పార్టీ కడప పార్లమెంటు సమన్వయ కర్త, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోటం శెట్టి నాగేంద్రను దాసరి రవిశంకర్ కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ పిఠాపురం సభ పైనే యావత్ భారత దేశం చూపు పెట్టిందన్నారు. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని చెప్పారు. నాగేంద్ర సలహాలు, సూచనలు మేరకు ప్రతి ఒక్కరూ నడుచుకుని పార్టీ ఆవిర్భా వ దినోత్సవాన్ని జయప్రదం చేయా లని కోరారు. కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపు నిచ్చారు. పిఠాపురం ప్లీనరీ సమావేశాలను విజయ వంతం చేయాలన్నదే తమ లక్ష్యమని దాసరి రవిశంకర్ తెలిపారు.

## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు



పులివెందుల, మార్చి 02, ప్రభాతవార్త :
పులివెందులలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీపతి చిన్న బాలుడు సహకారంతో శ్రీ రాజా కళా నిలయం చిన్నారులుచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. నమో నమః శివాయ అంటూ సాగే ఈ పాటతో మొదలై ఎర్ర ఎర్ర పారాణి పెట్టిమమ్ము పాలించగా వచ్చే గంగో రేణుక తల్లి, మా లడ్డు గాని పెళ్లి, అలిబిల్లి సోకులది సిత్తమ్మి...,ఇట్స్ ఎ బ్లాక్బస్టరు పొంగలూ..నల్లకండ్ల అద్దాలు తొడిగిన పోరి తదితెర పాటలకు చిన్నారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం పరిపాలనాధికారి సుధాకర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, ఫీల్డ్ సూపర్ వైజర్ ఇస్మాయిల్, సుబ్బా రావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల షాదీఖానకు రూ. ఒక కోటి 50 లక్షలు మంజూరు


మాట్లాడుతున్న మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు

పోరుమామిళ్ల రూరల్, మార్చి 2ప్రభాతవార్త:
పట్టణంలోని ముస్లిం సోదరులకు మైనార్టీ వెల్ఫేర్ శాఖ నిధుల నుండి ఒక కోటి 50 లక్షల రూపాయలు మంజూరు అయినట్టు ఆదివారం విలేకరుల సమావేశంలో పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరుమామిళ్ల ప్రాంత ముస్లిం సోదరుల అభ్యర్థన మేరకు బద్వేల్ మాజీ శాసనసభ్యులు విజయమ్మ బద్వేల్ యువ నాయకులు రితీష్ రెడ్డి విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన 8 నెలలకే దశాబ్దల ముస్లిం సోదరుల కల నిజం చేసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మకి రితీష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎస్ యం భాష, మాజీ వైస్ ప్రెసిడెంట్ షరీఫ్, సీనియర్ నాయకుడు రామసుబ్బారావు, మేడిశెట్టి వెంకటేశ్వర్లు, నీటి సంఘం అధ్యక్షుడు తోట వెంకటయ్య, చొక్కాం లక్ష్మణరావు, చెన్ను వెంకటరమణ, దర్వేష్, మోలా, చిన్న రంతుల్లా, సుబ్బారావు, జిలాని, నరసింహ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం హర్షణీయం

వేంపల్లి, మార్చి 02, ప్రభాతవార్త :
గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్తలకు (ఆశా కార్య కర్తలు) పదవీ విరమణ వయసును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచాలని,30 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి పదవీ విరమణ తర్వాత రూ.1.50 లక్షలు గ్రాట్యుటీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయం అని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి అన్నారు. వేంపల్లిలో ఆయన ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించిన విధంగానే అంగన్ వాడీల సమస్యలను కూడా పరిష్కరించాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా చంద్రశేఖర్

వేంపల్లి, మార్చి 02, ప్రభాతవార్త :
వేంపల్లిలో 120 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆదివారం నిర్వహించిన సాధారణ సమావేశంలో ఆర్యవైశ్య నూతన అధ్యక్షుడిగా తోటంశెట్టి చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడిగా రాయవరం వెంకటసుబ్బారావు (సుబ్బు) ఎన్నికయ్యారు. ఈ నెల 9వ తేది ఆదివారం అమ్మవారిశాలలో నూతన కార్యవర్గం సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి మాత ఆశీస్సులతో ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.



## విజయవంతంగా ఉచిత మెగా గుండె వైద్య శిబిరం

:250 మందికి వైద్య పరీక్షలు, 75 మందికి ఈసీజీ
:వయస్సు పైబడిన వారు గుండె సమస్యల పట్ల జాగ్రత్తలు వహించాలి
:గుండెవ్యాధి నిపుణులు డాక్టర్ సాహెబ్పీర్



బద్వేలు అర్బన్ ,మార్చి 2, ప్రభాతవార్త :
బద్వేలు అభివృద్ధి కమిటి సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని కిమ్స్ హాస్పిటల్ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ సాహెబ్పీర్, డాక్టర్ గోడి భాస్కర్రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరానికి విచ్చేసిన డాక్టర్ సాహెబ్పీర్కు బద్వేలుఅభివృద్ధి కమిటి అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు, గురుమూర్తి, కేవిసుబ్బారావు, కొండపల్లి చిన్న సుబ్బారావు, పెద్దిరెడ్డి చెన్న క్రిష్ణారెడ్డి, పి. శ్రీనివాసుల రెడ్డి, మాబు సాహెబ్, సత్తార్, గానుగపెంట హనుమంతరావుతో పాటు పలువురు సాదరంగా ఆహ్వానం పలికి పూలబొకే అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం డాక్టర్ సాహెబ్పీర్ 250 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారిలో 75 మందికి ఈసీజి మరియు 155 మందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం కీ.శే. పెద్దిరెడ్డి మాధవరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు పెద్దిరెడ్డి చెన్న క్రిష్ణారెడ్డి, ఆనంద మోహన్రెడ్డి చేతుల మీదుగా పలువురికి అవసరమైన మందులను అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరంలో కిమ్స్ హాస్పిటల్ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ సాహెబ్పీర్ మాట్లాడుతూ వయసుకు సంబంధం లేకుండా గుండె సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని ఎవరికైనా గుండె దడ, ఆయాసం, తదితర సమస్యలు ఉన్నవారు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే సంబందిత గుండె వ్యాది నిపుణులను కలిసి పరీక్షలు చేయించుకోవాలన్నారు. నిర్లక్ష్యం చేయడం వలన ప్రాణానికే ప్రమాదకరమన్నారు. ముఖ్యంగా అధిక బరువు, కొవ్వు పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వలన గుండె సమస్యలాంటివి ఉంటాయన్నారు. తినే ఆహారంలో కూడా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. దీర్ఘ కాలికంగా గుండె సమస్యలు ఉన్నవారు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. శరీర బాగాలలో గుండె అనేది మనిషికి చాలా ముఖ్యమని దీనిని ఎప్పటికప్పుడు ఆరోగ్యంగా ఉంచుకోవడం, మరీముఖ్యంగా గుండెపోటు ఒక సెకనులో వచ్చి ప్రాణాలు హరిస్తుందన్నారు. కావున గుండె సమస్యలపై నిర్లక్ష్యం వహించడం తగదన్నారు.

**మాధవరెడ్డి జ్ఞాపకార్థం ఉచిత మందులు పంపిణీ :**
బద్వేలు అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత మెగా గుండె వైద్య శిబిరంలో రోగులకు కీ.శే. పెద్ది రెడ్డి మాధవరెడ్డి కుమారులు చెన్న క్రిష్ణారెడ్డి, ఆనంద మోహన్రెడ్డిల సహకారంతో రోగులకు ఉచిత మందులు పంపిణీ చేయడం పట్ల వారి కుటుంబ సభ్యులకు బద్వేలు పట్టణ అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు, కేవి.సుబ్బారావుతోపాటు పలువురు కమిటి సభ్యులు శాలువాతో సత్కరించి వారికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో నిరుపేదలు గుండె సమస్యలు వచ్చి దూర ప్రాంతాలకు వెళ్లలేని వారి కొరకు పట్టణ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 250 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అన్వర్బాష, వెంగళరావు, నాగార్జున, బాలగుర్రన్న, గాజులపల్లె శంకర్రెడ్డి, వైభవ్ ప్రసాద్, ఏఈ అశోక్రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు శ్రీనివాసులుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

:కూటమి ప్రభుత్వానికి ఆర్యవైశ్యులు రుణపడి ఉంటారు

బద్వేలు అర్బన్, మార్చి 2( ప్రభాతవార్త):



కూటమి ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించడం పట్ల సంతోషకరమని స్టేట్ ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య అన్నారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆర్యవైశ్యుల అభివృద్ధికి పెద్ద పీట వేస్తోందన్నారు. ఇందులో భాగంగానే వాసవికన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పాణ దినోత్సవం అధికారికంగా నిర్వహించడం జరిగిందని, అలాగే ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆర్యవైశ్య కార్పోరేషన్కు రూ.515.95 కోట్లు కేటాయించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరియు డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ ,మంత్రి లోకేష్లకు ఆయన ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. ఎన్డీపీ ప్రభుత్వంతోనే అన్ని సామాజిక కులాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ఆర్యవైశ్య కార్పొరేషన్ కేటాయింపు ద్వారా మరోసారి రుజువైందన్నారు. కష్టాలలో ఉన్న ఆర్యవైశ్య యువతకు విద్య, ఉపాధి అవకాశాలకు ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతామని ఇందుకు ఆర్యవైశ్యులం దరూ రుణపడి ఉంటారని, రాబోయే రోజులలో ఆర్యవైశ్యులకు మరిన్ని రుణాలు వచ్చేలా తమవంతు సహాయసహకారాలు అందజేస్తామని వారు తెలిపారు.







## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**ముద్దనూరు ,మార్చి 02, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని గంగాదేవి పల్లె గ్రామ సమీపంలో నీ కడప తాడిపత్రి ప్రధాన జాతీయ రహదారిలో ఆదివారం ముద్దనూరు వైపు నుంచి టాటా ఏసీ వాహనం, కొండాపురం వైపు వెళుతుండగా మంగపట్నం గ్రామానికి చెందిన లోకేశ్వర్ రెడ్డి ద్విచక్ర వాహనంలో వస్తు ఉండగా ప్రమాదవశాత్తు రెండు వాహనాలు ఢీకొని ద్విచక్ర వాహనదారునికి రెండు చేతులు విరిగితలకు తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్సై మైనుద్దీన్ ఘటన స్థలానికి వెళ్లి క్షతగాత్రుని ప్రైవేట్ వాహనంలో ప్రొద్దుటూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కారు ప్రమాదంలో మహిళకు గాయాలు

**రామసముద్రం మార్చి2 ప్రభాతవార్త**
కారుప్రమాదంలో మహిళ గాయపడిన ఘటన ఉమ్మడి చిత్తూరు జిల్లా సోమల మండలంలో ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికుల కథనం మేరకు రామసముద్రం మండలం ఊలపాడు పంచాయతీ నర్సాపురానికి చెందిన 8 మంది కారులో వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం తిరుమలకు ప్రయాణమయ్యారు. సోమల పాత ఎమ్మార్వో కార్యాలయం వద్ద రోడ్డుపైకి వచ్చేందుకు జేసీబీ ప్రయత్నిస్తుండగా. ఒకదానిని ఒకటి అదుపుతప్పి ఢీకొన్నాయి. ప్రమాదంలో కారులోని భాగ్యమ్మకు గాయాలు కాగా సదుం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## జిల్లా వ్యవసాయ సంఘం ఉపాధ్యక్షునిగా ఓబులేసు



**పెండ్లిమర్రి, మార్చి 2, ప్రభాతవార్త:**
జిల్లా వ్యవసాయ సంఘం ఎంపికలో భాగంగా పెండ్లిమర్రి మండల వ్యవసాయాధికారి జి.పి.ఓబులేసును సంఘ ఉపాధ్యక్షునిగా ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయాధికారి ఎ.నాగేశ్వరరావు హాజరై ఎంపికైన ఓబులేసుకు అభినందనలు తెలిపారు. అనంతరం ఓబులేసు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడం పట్ల సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సిబ్బంది, మండల స్థాయి అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యవసాయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు బిల్లుల వసూలులో బిజీబిజీ



**కలికిరి, మార్చి 2, ప్రభాతవార్త:**
ట్రాన్స్ కో ఏడీ శివయ్య, ఏఈ ముజీబర్ రెహమాన్ ఆదేశాల మేరకు మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్మెన్లు గ్రామాల్లో పర్యటిస్తూ విద్యుత్తు బిల్లులు వసూలు చేయడంలో అధికారులు బిజీబిజీగా ఉన్నారు. విద్యుత్తు బిల్లులు వసూలు చేయాలని అదే విధంగా గత కొద్ది కాలంగా పెండింగ్లో ఉన్న విద్యుత్తు బిల్లులు వసూలు చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దీంతో అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి విద్యుత్తు బిల్లులను లబ్ధిదారులకు అందిస్తూ విద్యుత్తు బిల్లులు వసూలు చేస్తున్నారు. మర్రికుంటపల్లె పంచాయతీలో లైన్ ఇన్స్పెక్టర్ బాలాజీ, లైన్మెన్ గోపీలు పంచాయతీల్లోని గ్రామాల్లో పర్యటిస్తూ విద్యుత్తు బిల్లులు వసూలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్లు గ్రామస్థులకు విద్యుత్తు ఆదా చేయాలని, విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని సూచించారు. మొండి బకాయిలు వసూలు చేయాలని గ్రామాల్లో అధికారులకు స్థానిక ప్రజా ప్రతినిధులకు, ట్రాన్స్ కో అధికారులకు సహాయ సహకారాలు అందించి బిల్లులు వసూలుకు అధికారులు సహకరించాలని లైన్ ఇన్స్పెక్టర్ బాలాజీ కోరారు.

## పెద్దపల్లెలో ట్యాంకర్లతో మంచినీటి సరఫరా



**కలికిరి, మార్చి 2, ప్రభాతవార్త:**
మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీకి చెందిన పెద్దపల్లెలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ ఆధ్వర్యంలో ట్యాంకర్లతో మంచినీటి సరఫరా చేయడం జరిగింది. గ్రామంలోని రక్షిత మంచినీటి బోరు మోటారు మరమ్మతులకు గురి కావడం జరిగింది. దీంతో గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తింది. సమస్యను గ్రామస్థులు సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో సర్పంచ్ రెడ్డిరామ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వేణుగోపాల్రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో ట్యాంకర్లతో మంచినీటి సరఫరా చేయడం జరిగింది. అదే విదంగా ఇటీవల గజ్జలవాండ్లపల్లె, పాత హరిజనవాడ గ్రామాల్లో సైతం ట్యాంకర్లతో మంచినీటి సరఫరా చేయడం జరిగింది.

## వరుణ్ కుమార్ రెడ్డిని సన్మానించిన దివ్యాంగులు



**ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 2 ప్రభాతవార్త :**
దివ్యాంగుల, వయోవృద్ధుల సేవా సొసైటీ అధ్యక్షుడు చలపతిరావు ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడుగా ఎంపికైన డాక్టర్ వరుణ్ కుమార్రెడ్డిని పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఆస్పత్రికి అభివృద్ధికి కృషి చేస్తానని తెలపడం జరిగింది. అలాగే దివ్యాంగులకు ఎవరైనా ఆరోగ్యం బాగాలేదంటే ఉచిత వైద్యం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ఆప్ట్య దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, బీజేపీ సీనియర్ నాయకుడు చలపతిరావు, డిస్కో రమణ, 25వ టిడిపి ఇన్చార్జ్ షేక్ ఖాదర్ వలీ, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చంద్రబాబు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో ఆటల పోటీలు



**ముద్దనూరు, మార్చి, 02, ప్రభాతవార్త:**
మహిళా సాధికార వారోత్సవాల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణ లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సీఐ దస్తగిరి, ఎస్ఐ మైనుద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు డ్వాక్రా మహిళలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండి వారికి ఎటువంటి సమస్యలు ఉన్న ఎదుర్కొనే విధంగా అవగాహన కలిగి ఉండి సామాజిక మాధ్యమాల మోసాలపై అవగాహన ఉండాలని సూచించారు. మహిళలకు ఎటువంటి సమస్యలు ఉన్నా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత చరవాణి నెంబర్లను సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వెలుగు సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## మార్చి 31 లోపు దరఖాస్తు చేసుకోవాలి

**వాల్మీకిపురం, మార్చి 02 ప్రభాతవార్త :**
స్థానిక ఏపీ మైనార్టీ బాలికల జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్లో 2025,26 విద్యా సంవత్సరం ప్రవేశం కోసం విద్యార్థుల నుంచి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రమామంజుల ఆదివారం ఒక ప్రకటణలో తెలిపారు 31 మార్చి మాసం లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. 24ఏప్రిల్ తేదిన అన్ని జిల్లా కేంద్రాలలో ప్రవేశపరీక్ష నిర్వహిస్తామన్నారు. కళాశాలలో ఉర్దూ మరియు ఇంగ్లీష్ మీడియాల్లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, గ్రూపులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు ఆసక్తి ఉన్న మైనార్టీ బాలికలు మాత్రమే దరఖాస్తులు ఆన్లైన్లో చేసుకోవాలని సూచించారు.

## ఆప్తాల్మిక్ ఆఫీసర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా కేజే రఘురామి రెడ్డి



**ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 2 ప్రభాతవార్త :**
విజయవాడ లో ఏపీ ఎన్జీవో హోం సమావేశ మందిరం నందు ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆఫ్తాల్మిక్ అధికారుల రాష్ట్ర స్థాయి సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని అధ్యక్షులు జి రెడ్డన్న పర్యవేక్షణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా కేజె రఘురామిరెడ్డి, సహ అధ్యక్షునిగా జికె మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సప్పటి వసంతరావు, కోశాధికారిగా బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా డాక్టర్ మనీష్ కుమార్, పివిడి సుబ్బారావు, రహమత్ అలీ ఖాన్,సంయుక్త కార్యదర్శులుగా సత్యనారాయణ, జీవి రమణ, పద్మజ, సిహెచ్ మాధురి, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఉమామహేశ్వరరావు, రఘు, శ్రీనివాస్,ఎడ్విన్ వరప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే సలహా కమిటీలో కిషోర్, ఎంఆర్కే దాస్, మహేశ్వరి రెడ్డి, చిన్నయ్య, రవికుమార్ లను ఎన్నుకొన్నారు. కార్యక్రమంలో జిల్లాల ఆప్తల్మిక్ అధికారులు పాల్గొన్నారు.

## 2 టౌన్ పరిధిలో మట్కా బీటర్స్ అరెస్ట్

**ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 2, ప్రభాతవార్త :**



వివరాలు వెల్లడిస్తున్న టూ టౌన్ సిఐ

పట్టణంలోని 2 టౌన్ పరిధిలో మట్కా బీటర్లను అరెస్ట్ చేశామని టూ టౌన్ సీఐ యుగంధర్ తెలిపారు. ఆదివారం ఈ విషయమై టూ టౌన్ పోలీసు స్టేషను లో ఆయన మాట్లాడుతూ దస్తగిరిపేటలో మట్కా నిర్వహిస్తున్నారనే సమాచారం అందడంతో తాను, ఎస్సైలు, తమ సిబ్బంది దాడి చేసి, అక్కడ మట్కా నిర్వహిస్తున్న షేక్ నూరుద్దీన్తో పాటు మరో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 70,250/ రూపాయల నగదు, మట్కా చీటీలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని వివరించారు.

## లూయిస్ బ్రెయిలీ విగ్రహ ప్రారంభం



లూయిస్ బ్రెయిలీ విగ్రహం ప్రారంభిస్తున్న దృశ్యం

**వాల్మీకిపురం, మార్చి 02 ప్రభాతవార్త:**
అంధుల అక్షర ప్రధాత సర్ లూయిస్ బ్రెయిలీ అని రాష్ట్ర గ్రంధాలయ అధ్యక్షులు గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ బాలికల జడ్పి ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన లూయిస్ బ్రెయిలీ విగ్రహాన్ని ఆయన ప్రారంభించారు అంతకు మునుపు వాల్మీకిపురం గ్రంథాలయంలో అంధుల కొరకు బ్రెయిలీ పుస్తక విభాగాన్ని రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్ క్రిష్ణ మోహన్, రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకట్రమణ, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కోసూరి చంద్రమోళి తదితరులతో కలిసి ప్రారంభించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ విగ్రహంతో పాటు ఆయన రచించిన పుస్తకాలను అంధులు కోసం వాల్మీకిపురం గ్రంథాలయంలోకి అందుబాటులోకి తీసుకురావడం ఎంతో సంతోషకమరమైన విషయమన్నారు ఈ అవకాశాన్ని ఈ ప్రాంత పరిసరాల్లోని ప్రత్యేక ప్రతిభా వంతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విజువల్ ఎంప్లాయి అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్రబాబు, ప్రధాన కార్యదర్శి జలందర్రెడ్డి, సభ్యులు సబితరాణి, పీఈటీ ఉమామంజుల, తెదేపానాయకులు గోవిందు, కోసూరి రమేష్, మురళి, కెకె నాయుడు విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి

**వాల్మీకిపురం, మార్చి 02 ప్రభాతవార్త:**



మృతి చెందిన శారదా రెడ్డి

మండలంలోని విఠలం పంచాయతీ పాదాల మండపం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి కురబలకోట మండలం అడవి పల్లెకి చెందిన మాధవరెడ్డి తన భార్య శారదా రెడ్డితో కలిసి సొంత కారులో తిరుపతి రూయాలో చికిత్స పొందుతున్న తమ బంధువులను పరామర్శించేందుకు శనివారం ఉదయం సొంతూరు నుంచి బయలుదేరి వెళ్లారు బంధువులను పరామర్శించి మళ్లీ సొంతూరుకు శనివారం సాయంత్రం బయలుదేరారు. మార్గ మధ్యంలోని విఠలం శ్రీ వెంకటేశ్వర పాదాల మండపం సమీపంలో కారు అదుపుతప్పడంతో రోడ్డుపక్కనే ఉన్న చింతచెట్టును బలంగా ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయిపోగా, ముందుర సీటులో కుర్చొని ఉన్న శారదారెడ్డి చాతికి బలమైన గాయలయ్యాయి కారు నడుపుతున్న మాధవరెడ్డి కాలుకి గాయమై ప్రాణాలతో బయట పడ్డాడు వీరిని గమనించిన గ్రామస్థులు హుటాహుటిన స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే శారదారెడ్డి మృతి చెందినట్లు నిర్ధారించారు. స్థానిక ఎస్సై చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పంచనామ నిమిత్తం మృత దేహాన్ని మార్చురికి తరలించారు.

## సైనిక స్థలం కోసం పోరాటం చేస్తుంటే ఆరోపణలా

### మాజీ సైనిక బోర్డు మెంబర్ కెవి రావు..

**కడప కార్పొరేషన్ మార్చి 2 ప్రభాతవార్త:**
కడప ఆర్టిసి బస్టాండ్ సమీపంలోని సైనిక డిపార్ట్మెంట్ సంబంధించిన ఖాళీ స్థలం కోసం పోరాడుతుంటే నాపైన దుష్ప్రచారం చేస్తున్నారని, అసత్య ఆరోపణలు చేసి నా వ్యక్తిగత ప్రతిష్టను, మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆదివారం కడపలో వారు మీడియాతో మాట్లాడుతూ 1983 వ సంవత్సరం నుంచి వివిధ సంఘాలతో పాటు, జిల్లాస్థాయి నుంచి జాతీయస్థాయి సంఘాలలో, వివిధ హోదాలలో పనిచేశానన్నారు. మాజీ సైనిక కుటుంబాల కోసం కష్టపడుతుంటే చూసి ఓర్వలేక నాపైన తప్పుడు ఆరోపణలతో చేస్తున్నారని మండిపడ్డారు. ఆ స్థలాన్ని సైనిక సంక్షేమ శాఖకు అప్పగించాలని జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లానని గుర్తు చేశారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**తంబళ్లపల్లె మార్చి 2 ప్రభాతవార్త :**



గోకులాన్ని ప్రారంభిస్తున్న కల్పనారెడ్డి

గత వైకాపా ప్రభుత్వం దౌర్జన్యాలు, బెదిరింపులతో రైతుల భూములను కొల్లగొడితే నేడు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పాడి రైతుల అభివృద్ధి కోసం గోకులాలు నిర్మించడం హర్షనీయమని దాసరిపల్లి కల్పనా రెడ్డి కొనియాడారు. ఆదివారం కల్పనా రెడ్డి మండలంలోని బాలిరెడ్డిగారిపల్లి పంచాయతీ మలిగివారిపల్లెలో అమర్నాథ్రెడ్డికి చెందిన గోకులాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమెకు పంచాయతీలోని తెలుగుదేశం కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె గోకులంలో సాంప్రదాయబద్ధంగా వినాయక చిత్రపటం తోబాటు గోవులకు పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి గోకులాన్ని ప్రారంభించారు. ఆమె వెంట నాయకులు ఆదిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అప్పిరెడ్డి, కృష్ణారెడ్డి, వివేకానంద రెడ్డి, శివరాం, గోపి దీన్ని శ్రీనివాసులు, ఆంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

## పేదరికాన్ని జయించి ఎస్సైగా నియామక పత్రం అందుకున్న..



నూతన ఎస్సైగా ఎంపికైన లోకేష్ను సన్మానిస్తున్న గిరిజన నాయకులు

**పీలేరు, మార్చి 02 ప్రభాతవార్త:**
పీలేరు పట్టణం ఇందిరమ్మ కాలనీకి చెందిన కడు నిరుపేద గిరిజన యువకుడు విశ్వనాథ లోకేష్ తన పట్టుదల, కషితో పోలీసు సబ్ఇన్స్పెక్టర్గా విజయం సాధించి ట్రైనింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనను పీలేరు గిరిజన నాయకులు ఘనంగా సన్మానించి ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ మొట్టమొదటిగా పోలీసుకానిస్టేబుల్ గా మూడు సంవత్సరాలు పనిచేసి ఎస్సై కావాలనే తల్లిదండ్రులు కమలమ్మ, మూర్తిల కళలు నిజం చేయాలని భావించి కఠోర శ్రద్ధతో ఎస్సైగా ఎన్నికైయ్యానని వారి ఆశీస్సులే నావిజయానికి కారణమని ఆయన అన్నారు. శిక్షణ పూర్తిచేసుకుని పీలేరుకు చేరుకున్న లోకేష్కు ఆదివాస ఎరుకుల సేవాసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసవర్మ, ఏపీజీవై ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు గౌరవాధ్యక్షులు జానం గంగిరెడ్డిలతోపాటు ఆదివాస ఎరుకుల సేవాసంఘం మహిళా అధ్యక్షురాలు గౌరీ, రాజేష్, దొరస్వామి, రెడ్డెప్పలు లోకేష్ను ఘనంగా సన్మానించారు.

## వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్చేలా తీర్మానించాలి

### వాల్మీకి రిజర్వేషన్ సమితి అధ్యక్షులు నరసింహులు



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**మదనపల్లె, మార్చి 2 ప్రభాతవార్త :**
వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్చేలా అసెంబ్లీలో తీర్మానించాలని వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి అధ్యక్షులు పొదల నరసింహులు తెలిపారు. ఆదివారం స్థానిక ఆర్అండ్బి అతిధిభవనంలో వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి సభ్యులు సమావేశం ఆయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పొదల నరసింహులు మాట్లాడుతూ వాల్మీకుల దీర్ఘకాల ఆకాంక్ష ఎస్టిజాబితా పునరుద్దరణ కోసం అనేక ఏళ్ళుగా ఉద్యమాలు చేపడుతున్నా రాజకీయ నాయకులు విస్మరిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎస్టి పునరుద్ధరణ బిల్లును అమలు జరిగే చూస్తామని హామీలి ఇచ్చారని ఇచ్చిన మాట ప్రకారం అసెంబ్లీ సమావేశాల్లో బిల్లుపై ప్రస్తావన రాలేదన్నారు. వాల్మీకుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చే విధంగా ఎస్టి సాధన బిల్లు కేంద్ర ప్రభుత్వం ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం బిసిలతో కలసి నడవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వం చొరవ చూపి వాల్మీకులను ఎస్టి జాబితాలో వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు విజయమోహన్, శంకర, వెంకటరమణ, మంజు, గుర్రప్ప, రమేష్, చిన్నరెడ్డప్ప, శ్రీనివాసులు, సుధాకర్, బొగ్గిటివారి నరసింహులు పాల్గొన్నారు.

## తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షునికి సన్మానం

**మదనపల్లె, మార్చి 2 ప్రభాతవార్త :**



సన్మానిస్తున్న దృశ్యం

మదనపల్లె పట్టణంలో ఉన్న టిప్పర్ అసోసియేషన్ నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్చినబాబును ఘనంగా సన్మానించారు. ఆదివారం ఆయన టిప్పర్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులందరూ ఐక్యమత్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్తో కలసి వివాహ నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పార్లమెంటు జనరల్ సెక్రటరీ దొరస్వామినాయుడు, అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డిప్రసాద్, ఉపాధ్యక్షులు శివశంకర్, సెక్రటరీ భరత్, యూనియన్ సభ్యులు శ్రీనివాసులు, రమేష్, శివకుమార్లు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరిదేవి మహాకుంభాభిషేక మహోత్సవం

### హాజరైన మాజీ రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు

**మదనపల్లె, మార్చి 2 ప్రభాతవార్త :**
పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో ఆదివారం మహాకుంభాభిషేక మహోత్సవం ఘనంగా జరిగింది. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓంప్రకాష్ ఆధ్వర్యంలో అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ రాజ్యసభ సభ్యులు టిజె.వెంకేష్, ఎమ్మెల్యే షాజహాన్బాషా, టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్, కదిరి మాజీ ఎమ్మెల్యే పార్థసారధిలు హాజరై అమ్మవారికి మహాకుంభాభిషేక మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆర్యవైశ్యం సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో వారికి ఘన స్వాగతం పలికారు. వారితో పాటు పట్టణంలోని పలువురు ఆర్యవైశ్య నాయకులు దేవతాసతీష్, ఎల్లంపల్లి ప్రశాంత్, బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, సాయిలోకేష్లు పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పూజలకు విచ్చేసిన భక్తాదులకు అన్నదానం నిర్వహించారు. మూడు రోజులు పాటు అమ్మవారికి మహాకుంభాభిషేక పూజలు వైభవంగా నిర్వహించారు. వందలాదిమంది పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకిరంచారు.



టిజె.వెంకటేష్ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

## వేతన జీవులను విస్మరించిన రాష్ట్ర బడ్జెట్




**బద్వేలు అర్బన్ మార్చి 02 ప్రభాతవార్త :**
2025 మార్చి 2వ తేది నాడు సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 2025,26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో వేతన జీవులను విస్మరించడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో బడ్జెట్ ప్రవేశపెడుతున్నారంటే వేతనాలు పెరుగుతాయని ఎదురుచూసే వేతన జీవుల ఆశలను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి అడియాశలు చేశారని, బడ్జెట్ ప్రసంగంలో కొన్ని పథకాల అమలు కోసం కేటాయింపులు చేస్తామన్నారు తప్ప జీతాల కోసం పనిచేస్తున్న కార్మికులకు బడ్జెట్లో చోటు ఇవ్వలేదని, ఎటువంటి జీ.వో ఇవ్వకుండానే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడి వర్కర్లకు గ్రాడ్యుటీ అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వాన్ని దేనని చెప్పుకోవడం సిగ్గుచేటని, ఆశ వర్కర్ల జీతాల పెంపునకు ఎటువంటి ప్రస్తావన చేయలేదని, ముఠా కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు హామీ గురించి ప్రస్తావించలేదని, భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరిస్తామన్న హామీకి అతిగతి లేదని, గత ప్రభుత్వం దొడ్డిదారిన వాడేసుకున్న బిల్డింగ్ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను ఈ బడ్జెట్లో జమ చేయలేదని, రాష్ట్రం లోని లక్షలాదిమంది కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులు తమకు మినిమం టైమ్ స్కేల్ ఉద్యోగాల పర్మినెంట్ అవుతాయని పెట్టుకున్న ఆశలపై తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నీళ్లు చల్లిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పులి శ్యాం ప్రవీణ్, ఇరుపోతు ఓబులేసు,పట్టణ కన్వీనర్ కె. నాగేంద్రబాబు, కోకన్వీనర్ పి.సి. కొండయ్య, పట్టణ నాయకులు జి.నాగార్జున, డి.హరి, కె.శివకుమార్, జి.హుస్సేన్, ఓ.ప్రవీణ్ కుమార్, కరీం, ఓబులేసు, మైఖేల్, కె.సుభాషిణి, అరుణకుమారి, జయప్రద రత్నమ్మ, ప్రవీణ, బాలమ్మ,రాజేష్, నాగరాజు, రాయప్ప, మోక్షమ్మ, ప్రసాదు, వెంకటేశ్వర్లు, రాజారాం, చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరికతో వైసీపీకి నష్టమేమీ లేదు



**ప్రొద్దుటూరు మార్చి 2 ప్రభాతవార్త**
పురపాలక సంఘం పరిధిలోని 34వ వార్డు కౌన్సిలర్ పోసా వరలక్ష్మి ఆమె భర్త పోసా భాస్కర్ ఇటీవల టిడిపి తీర్థం పుచ్చుకోవడంతో వార్డులో వైసీపీకి వచ్చిన నష్టమేమీ లేదని, వైసీపీ కార్యకర్తల కష్టంతో గెలిచిన కౌన్సిలర్ వరలక్ష్మి భాస్కర్ లు టిడిపిలో చేరికతో వార్డు వైసిపి కార్యకర్తలు మండి పడ్డారు. ఆదివారం నియోజకవర్గ వైఎస్ఆర్టీయుసీ అధ్యక్షులు ఆ ప్రాంత కార్యకర్త షేక్ ఖాజా పీర్ మాట్లాడుతూ వారి గెలుపు కోసం పోటీ నుండి తప్పుకొని మిమ్మల్ని గెలిపిస్తే మాకు సమాచారం లేకుండా ఏ రకంగా మీరు తెలుగుదేశంలో చేరి మాకు ద్రోహం చేస్తారని నిలదీశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీకు ఎంతో లబ్ధి చేకూర్చిందని అలాంటి పార్టీని, స్థానికంగా కార్యకర్తలను ద్రోహం చేసి పోయిన మీకు నీతి నిజాయితీ ఉంటే తక్షణమే వైసిపి సభ్యత్వానికి కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కోపరేటివ్ స్టోర్స్ మాజీ అధ్యక్షులు గజ్జల కళావతి మాట్లాడుతూ స్థానిక కార్యకర్తలమంతా కష్టపడి మిమ్మల్ని గెలిపిస్తే కార్యకర్తలను గాలికి వదిలేసి టిడిపిలో చేరడం పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు మన్సూర్ మాట్లాడుతూ వైసీపీ నుండి టిడిపిలో చేరిన పోసా భాస్కర్ నయవంచన గురించి ఆయన వివరించారు. స్థానికంగా మీకు ఎలాంటి ఓటు బ్యాంకు లేకపోయినా మాజీ ఎమ్మెల్యే అన్నదండలతో స్థానిక వైసిపి కార్యకర్తల కష్టంతో గెలిచింది నిజం కాదా అని ప్రశ్నించారు. కౌన్సిలర్ నంబర్ కౌంటింగ్ కోసమే తప్ప టిడిపికి వారి వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. దయచేసి వచ్చే మున్సిపల్ ఎన్నికలలో 34వ వార్డు టిడిపి అభ్యర్థిగా పోస భాస్కర్ కి ఇవ్వాలని, వైసిపి కార్యకర్తను పోటీల్లో నిలబెట్టి గెలిపించి స్థానిక వైసిపి కార్యకర్తల బలమేంటో నిరూపిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక వైసీపీ నాయకులు చౌడం రవి మరియు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలో పిఠాపురం విజయవంతం చేయండి

**మదనపల్లి క్రైమ్, మార్చి 2 ప్రభాతవార్త.**



పిఠాపురంలో ఈనెల 14న జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవం సభను జయప్రదం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ మై ఫోర్స్ మహేష్ కోరారు. ఆదివారం జనసేన ఆవిర్భావ దినోత్సవ పోస్టర్లను పార్టీ కార్యాలయంలో మహేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ ఈనెల 14న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం పిఠాపురం నియోజకవర్గంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 కమిటీలు ఏర్పాటు చేసి వచ్చిన ప్రతి ఒక్కరికి ఏ ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని పిఠాపురం ఆవిర్బావ సభకు వచ్చే ప్రతి ఒక్కరికి తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు అమర్ నారాయణ, మహిళా నాయకురాళ్లు భవ్య, శోభా, నాయకులు రమణారెడ్డి, ఆంజనేయులు, ఆయాజ్, అశోక్,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## యువశక్తి ఫౌండేషన్ కో కన్వీనర్ గా శివాజీ




**మదనపల్లి క్రైమ్, మార్చి 2 ప్రభాతవార్త.**
యువశక్తి ఫౌండేషన్ కో కన్వీనర్గా శివాజీని నియమిస్తున్నట్లు వ్యవస్థాపకులు గణేష్ తెలిపారు. ఆదివారం మదనపల్లి ప్రెస్ క్లబ్ లో నియామక పత్రాలను శివాజీకి అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ యువశక్తి ఫౌండేషన్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన శివాజీకి తగిన గుర్తింపు ఇవ్వాలని ఉద్దేశంతో సహ వ్యవస్థాపకులుగా నియమించడం జరిగిందన్నారు. నిస్వార్థమైన సేవలను సమాజానికి అందించాలన్న ఉద్దేశంతో ఏర్పాటు అయిన యువశక్తి ఫౌండేషన్ సేవలను మరింతగా విస్తరించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. కో కన్వీనర్గా నియమితులైన శివాజీ మాట్లాడుతూ ఫౌండేషన్ ఆశయాలను ముందుకు తీసుకుపోయి సమాజంలో యువతకు మరింత సహాయ సహకారాలు అందించడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మోహన్, లక్ష్మణ్, శశి కుమార్, నాగ, అమర్నాథ్, గోవర్ధన్, మోక్షిత్, చరణ్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## పించన్ల పంపిణీలో జిల్లాలోనే మొదటిస్థానం కైవసం

**నిమ్మనపల్లె, మార్చి 2 ప్రభాతవార్త :**
మండలంలో పింఛన్ల పంపిణీలో భాగంగా సెక్రటరీలు ఉదయాన్నే పింఛన్లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి ఇవ్వడంతో పింఛన్ల పంపిణీలో జిల్లాలోనే మండలం మొదటిస్థానాన్ని కైవసం చేసుకొంది. వివిధ రకాల ఫింఛన్ల పంపిణీలో నిమ్మనపల్లె మండలం మొదటిస్థానాన్ని సాధించినట్లు ఎంపిడిఓ పరమేశ్వర్రెడ్డి తెలిపారు. 97.42శాతం పింఛన్లు పంపిణీచేసి మొదటిస్థానాన్ని కైవసం చేసుకోవ

# ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాల గుర్తింపునకు ముమ్మర పరిశీలన

**పీలేరు, మార్చి 02 ప్రభాతవార్తః**

జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు పీలేరు మండలంలో ప్రభుత్వ భూములలో అక్రమంగా ఇళ్లు నిర్మించి ప్రభుత్వ భూములలో వందలకొద్ది ఎకరాలను ఆక్రమించుకుని లేఅవుట్లు వెలుగుతున్నాయని గతంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నికలకు ముందు ఎన్నో పర్యాయాలు మండల పరిధిలో పర్యటనలు సందర్భంగా ధర్నాలు, ప్రకటనలు చేసిన విషయం అందరికి తెలిసిందే, అయితే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో పీలేరు శాసన సభ్యులుగా గెలుపొందిన నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి గత అసెంబ్లీ సమావేశాల్లో పీలేరు మండలంలో అక్రమాలకు గురైన భూములను గుర్తించి వైసీపీ ప్రభుత్వం అరాచకాలతో ఆక్రమించుకున్న భూములను ప్రభుత్వం స్వాధీన పరుచుకుని ఇళ్లు లేని నిరుపేదలకు, ప్రభుత్వ కార్యాలయాలకు ఉపయోగించుకోవాలని ప్రభుత్వానికి విన్నవించిన విషయం తెలిసిందే, అయితే గత నెల రోజులు క్రితం మండల పరిధిలో చోటుచేసుకున్న వివిధ భూముల ఆక్రమణలను ఆక్రమణ దారులపై వివిధ పత్రికలలో వార్తలు రావడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ స్వయంగా రంగంలోకి దిగి ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై కొరడా ఝులిపించి పలు భవనాలను కూల్చివేయడంతో పాటు తలపుల గ్రామంలో సుమారు 15 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీన పరుచుకోవడంతో పాటు మిగిలిన ప్రభుత్వ భూములను స్వాధీనపరుచుకోవాలని పీలేరు తహశీల్దారు భీమేశ్వరరావును ఆదేశించారు. అయితే ఒకరితో సాధ్యం కాదనుకుని పీలేరు మండలంలో అత్యధిక భూములు ఆక్రమణలకు గురైన బోడుమల్లువారిపల్లె, పీలేరు-1,2, యర్రగుంటపల్లె, గూడరేవుపల్లె, దొడ్డిపల్లె గ్రామాలలో క్షుణ్ణంగా సర్వే నిర్వహించాలని ఆదివారం సంబేపల్లె, కురబలకోట, తంభళ్లపల్లె, కలికిరి, కలకడ, గుర్రంకొండ, కేవి.పల్లె, వాల్మీకిపురం, మండలాలలో ఉన్న డిప్యూటీ తహశీల్దార్లతోపాటు వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్లతో గ్రామాల వారిగా పూర్తిగా సర్వేచేసి నివేదికలను గోప్యంగా అందజేయాలని ఆదేశించడంతో కలెక్టరు ఆదేశాలు ప్రకారం ఆదివారం రెవెన్యూ అధికారులు ఆరు బందాలుగా ఏర్పడి ఉదయం నుంచి సర్వే నిర్వహించడం చూస్తుంటే ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న కబ్జా దారులకు నిద్రపట్టడం లేదని, కొంతమంది నిరుపేదలు సైతం దౌర్జన్యంగా తీసుకున్న నాయకులపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.



రీ సర్వే నిర్వహిస్తున్న కలికిరి డి.టి. నవీన్ బందం

**- కలెక్టర్ ఆదేశాల మేరకు భూముల సర్వే: తహశీల్దారు**

జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు బయటమండలాల నుంచి వచ్చిన రెవెన్యూ సిబ్బందిచే పీలేరు మండలంలో ఆరు గ్రామాలలో సర్వే నిర్వహించాలని ఆదేశించడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు బందాలుగా విభజించి రీ సర్వే నిర్వహిస్తున్నామని తహశీల్దారు భీమేశ్వరరావు తెలిపారు. రీ సర్వే నిర్వహించిన నివేదికలను కలెక్టర్‌కు అందజేస్తామని వారి ఆదేశాల మేరకే తగు నిర్ణయాలు తీసుకుంటామని తహశీల్దారు తెలిపారు.

# బాల్య వివాహం చేయడం నేరం..

**లక్కిరెడ్డిపల్లి, మార్చ్02, ప్రభాతవార్త:**

మండలంలో వెలిసిన శ్రీ గంగమ్మ తల్లి తిరునాళ్ల లో దేవాలయ కార్యనిర్వాహక అధికారి అనుమతితో, బాల్య వివాహాలు, బాలల లైంగిగ వే దింపులు, బాలల అక్రమ రవాణా పైన రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో కళాజాతర నిర్వహించి, అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ భానూజ మేడం మాట్లాడుతూ బాల్య వివాహం చేయడం ఒక నేరం, అందుకు సహకరించిన, వారి తల్లిదండ్రులు పైన, బంధువులు పైన, ప్రభుత్వం చట్టం ప్రకారం ఏడాది జైలు శిక్ష, రెండు లక్షలు జరిమానా విధిస్తారని, అలాగే బాల్య వివాహం చేసుకొన్నవారికీ పుట్టబోయే సంతానం బలహీనంగా పుట్టడం, రక్త హీనత ఏర్పడం జరుగుతుందని వివరించారు. అనంతరం సంస్థ కో ఆర్డినేటర్ యల్లప్ప మాట్లాడుతూ బాల్య వివాహం చేయకుండా ఆపడం ఎంతో అవసరం, అలా ఎక్కడైనబాల్య వివాహం జరిగినట్లు తెలిసిన కాల్ సెంటర్ 1098కు పిర్యాదు చేయాలని,పిల్లలపైన లైంగి క వే దింపు లు గురించి, అక్రమ రవాణాపైన వివరించారు. కళాబృందం జానపద గేయాలు, నాటకరూపంలో ప్రజలు ను ఆకట్టు రీతిలో వివరించారు. ఇందులో సంస్థ కో ఆర్డినేటర్స్ యం. శ్రీనివాసులు, రవీంద్ర నాథ్,సంస్థ కార్యకర్తలు భారతమ్మ, మల్లిక, వెంకటయ్య, ఓబుళయ్య, సాయి పాల్గొన్నారు



# మిట్స్‌ను సందర్శించిన రివియర్ విశ్వవిద్యాలయం ప్రతినిధులు



**కురబలకోట, మార్చి 2 ప్రభాతవార్త**

మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్) కు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (USA) లోని న్యూ హాంప్షైర్ లోగల నషువాలోని రివియర్ విశ్వవిద్యాలయం నుండి స్ట్రాటజిక్ గ్లోబల్ ఎంగేజ్మెంట్ డైరెక్టర్ బారిగా దే మిట్స్ కళాశాల ను సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఈ సందర్భన మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల మరియు రివియర్ విశ్వవిద్యాలయం, రెండు సంస్థల మధ్య విద్యా సహకారాన్ని పెంపొందించడం, విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం మరియు భవిష్యత్ విద్యా భాగస్వామ్యాలను బలోపేతం చేయడానికి ఒక అవగాహన ఒప్పందం (MoU)పై సంతకం చేయడం లక్ష్యంగా చర్చలు జరిగాయని ఆయన అన్నారు. ఉన్నత విద్యలో సహకార అవకాశాలు, అంతర్జాతీయ పరిశోధన కార్యక్రమాలు మరియు ప్రపంచ ఇమ్మర్షన్ కార్యక్రమాలను పెంపొందిచడం ఈ ఒప్పందం ముఖ్య ఉదేశ్యంమని అన్నారు. విద్యార్థులకు ప్రపంచ విద్యా బహిర్గతం, సాంస్కృతిక అభ్యాసం మరియు అంతర్జాతీయ విద్య యొక్క ప్రయోజనాలపై విలువైన అంతర్దృష్టులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, శిక్షణ నియామకాల అధిపతి వేణు చౌదరి, డీన్ అడ్మినిస్ట్రేషన్, ఇంటర్నేషనల్ రిలేషన్స్ డాక్టర్ శ్రీమంత్ బసు మరియు సీనియర్ మేనేజర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ యు. విజయ లక్ష్మి, విబాగాధిపతులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా ముగిసిన గంగమ్మజాతర..









**లక్కిరెడ్డిపల్లె, మార్చి 02 ప్రభాతవార్త**

రాయలసీమకే తలమానికంగా నిలిసిన అనంతపురం గంగమ్మజాతరరెండు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగింది. ఆదివారం మైలుతిరుణాల రెండవ రోజు లక్షయల సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మొదటి నిండుతిరుణాల శనివారం కావడంతో భక్తుల రద్దీ తక్కువగా ఉన్నది. శనివారం అర్ధరాత్రి 10 గంటల నుంచిజాతరలో జనాలు పెరగంతో క్యూలైన్లు కిక్కిరిశాయి. జాతర ప్రాంగణమంతా భక్తులతో కిటకిలాడిం కానిది. శనివారం రాత్రి 12 గంటల నుంచి అమ్మవారు ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగిందిమొక్కుబడులు ఉన్నావారికి కుంకుమ, చాంధీని, బండ్లు,ఆలయం ప్రాంగనమంతా చుట్టూ ప్రదర్శనలు చేశారు. అమ్మవారు అందరిని కరుణించి కాపాడింది. లక్షయల సంఖ్యలో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంద స్త్రీలు కలగకుండా ఆలయ కమిటి సభ్యులు, ఆలయ కార్యనిర్వాహన అధికారి శ్రీనివాసులు, మంత్రి మండిపల్లె రామ్ ప్రసాదురెడ్డి యువజన కమిటీ, మండిపల్లె లక్ష్మి ప్రసాదురెడ్డి ఆధ్వర్యంలో గంగమ్మజాతరను అత్యంత వైభవంగా నిర్వహించారు. బక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పారాశుధ్యం, ఉచిత వైద్యశిబిరాలు, అత్యవసర పరిస్థితిలో 104,108 వాహనాలు, అగ్నిమాపక సిబ్బందిఅందుబాటులో ఉంచారు. జాతరలో బాలయ్యగారిపల్లెకు చెందిన కానాల గం కాంగిరెడ్డి అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శనివారం రాత్రి అమ్మవారు ఊరేగింపులో కర్ణాటక రాష్ట్రానికి చెందిన మహిళా డప్పు కళాకారు అద్భుతంగా డప్పడలు వాయించారు, చెక్కభజన, రేలారేలా, జబర్దస్త్, డి.జోడి డ్యాన్స్ తో అద్భుతమైన ప్రదర్శనలు, అమ్మవారి వేషాదరణతో భక్తులను అలరింపజేశారు. ఆదివారం మైలు తిరుణాల రోజు అమ్మవారి పుట్టినిల్లు కుర్నూతల చాగలగుట్టపల్లెకు వెళ్లిపోగానే జాతర ముగిసింది. బెల్లపు చెరుకులు అంటే గంగమ్మ జాతర చాలమంది భక్తులు అమ్మవారి దర్శనం అనంతరం బెల్లపుచెరుకుల కోసం ఎగపడతారు. గంగమ్మజాతర అంటే బెల్లపుచెరుకులకు నిలయం ఎందుకంటే రంపిజేశారు ఆదివారం కుర్నూతల చాగలగుట్టపల్లెకు వెళ్లిపోగానే జాతర ముగిసిందిబెల్లపు చెరుకులు అంటే గంగమ్మజాతరకాని చాలమంది భక్తులు అమ్మవారి దర్శనం అనంతరం బెల్లపుచెరుకుల కోసం ఎగపడతారు.గంగమ్మజాతర అంటే బెల్లపుచెరుకులకు నిలయం ఎందుకంటే గంగవ జాతరకు వచ్చే భక్తులు చాలమంది బెల్లపు చెరుకులకు ఎగపడతారు. ఈ జాతరకు సుమారు 4లక్షల మంది భక్తులు జాతరకు చేరుకుంటారు అందులో 3 లక్షల మంది అమ్మవారిని దర్శించుకంటే 3లక్షల మంది బెల్లపు చెరుకుల కోసం వస్తారు. ఆదివారం సాయంత్రం ప్రతి ఒక్కరు బెల్లపు చెరుకుల మూటను వెంట తిసుకెలతారు. చాతనొద్దు చెక్కభజనలో భక్తులను అలరింప చేశాయి జబర్దస్త్, ఆర్కెస్ట్రా ఎంతగానో భక్తులను ఆకట్టుకున్నాయి, జాతర నందు ఇటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా డి.ఎస్.పి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో సీఐ కొండారెడ్డి రవీంద్రబాబులు పోలీస్ బందోబస్తు గట్టిగా ఏర్పాటు చేశారు

# నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టండి

**ఎమ్మెల్యే షాజహాన్‌బాషా**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**మదనపల్లె, మార్చి 2 ప్రభాతవార్త :**

వేసవిలో ప్రజలు తాగునీటితో ఇబ్బంది పడకుండా ముందస్తుచర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఆదివారం మున్సిపల్ కమీషనర్ ప్రమీల, ఎంపిడిఓ తాజ్‌మస్రూర్, వివిధశాఖల అధికారులతో కలసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ ఉపవాసదీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో మసీదుల ప్రాంతంలో పారిశుద్ధ్యంతో పాటు నీటిసౌకర్యం కల్పించాలన్నారు. నీటిఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి కొత్తగా బోర్లు డ్రిల్లింగ్‌కు చర్యలు తీసుకోవాలన్నారు. పైపులైన్ల పునరుద్దరణకు కూడా చర్యలు తీసుకొని ప్రజలకు మెరుగైన నీటి సరఫరానుచేపట్టాలన్నారు. పట్టణ శివారు ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఉన్నట్లు ప్రజలు తన దృష్టికి తెస్తున్నారన్నారు. ఈప్రాంతాల్లో తక్షణం నీటిసమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహేష్, కమలామద్రి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ఇన్కమ్ టాక్స్ చెల్లింపుదారులు తగ్గారు...సంఖ్యను పెంచేలా ప్రయత్నించాలి

**ఇన్కమ్ టాక్స్ ఉమ్మడి రాష్ట్ర చీఫ్ ప్రిన్సిపల్ కమిషనర్ మిథాలి మధుస్మిత... సన్మానించిన ఏపీ ఆడిటర్స్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ పఠాన్ షరీఫ్ ఖాన్**

**కడప మార్చి. 2 ప్రభాతవార్త**

తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్లో ఇన్కమ్ టాక్స్ చెల్లింపుదారులు తగ్గిపోయారని, దీంతో రాబడి తగ్గిపోయిందని, వ్యాపారులు ఆదాయాన్ని పెంచుకుని ఎక్కువ మొత్తంలో ఇన్కమ్ టాక్స్ చెల్లించాలని తెలంగాణ, ఏపీ రాష్ట్రల చీఫ్ ప్రిన్సిపల్ కమిషనర్ మిథాలి మధుస్మిత కోరారు. ఆదివారం ఇన్కమ్ టాక్స్ కార్యాలయంలో మిథాలి మధుస్మిత తో పాటు చీఫ్ కమిషనర్ సురేష్ బత్తిని, ప్రిన్సిపల్ కమిషనర్ సునీత బిల్లా, అడిషనల్ కమిషనర్ శ్రీధర్ ను ఏపీ ఆడిటర్స్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు పఠాన్ షరీఫ్ ఖాన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మధుస్మిత మాట్లాడుతూ సకాలంలో ఇన్కమ్ టాక్స్ చెల్లించి రాష్ట్ర, దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పన్ను ఎగవేతదారుల ఎక్కువయ్యారని, తమ వ్యాపారానికి తగ్గట్టుగా టాక్స్ చెల్లించడం లేదని పేర్కొన్నారు. ఆదాయ పన్నులు మినహాయింపు లేకున్నా క్లెయిమ్స్ కు ప్రయత్నం చేసి రిఫండ్ తీసుకుంటున్నారని తెలిపారు. ఇలాంటివారిని ఉపేక్షించేది లేదని, నోటీసులు ఇచ్చి పన్నులు రాబడతామని చెప్పారు. సురేష్ బత్తిని మాట్లాడుతూ అనేకమంది వ్యాపారస్తులు కోట్లల్లో వ్యాపారం చేస్తూ పన్ను ఎగవేస్తున్నారని పేర్కొన్నారు. వీరంతా రిటర్న్ ఫైల్ చేసి టాక్స్ చెల్లించాలని చెప్పారు. సునీత బిల్లా మాట్లాడుతూ వ్యాపారస్తులు సక్రమంగా టాక్స్ చెల్లిస్తే ఎటువంటి నోటీసులు, చట్టపరమైన చర్యలు ఉండవని తెలిపారు. టాక్స్ ఎగవేతకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పఠాన్ షరీఫ్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి వ్యాపారస్తుడు టాక్స్ చెల్లించేలా సూచనలు, సలహాలు ఇస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరిని టాక్స్ పరిధిలోకి తెచ్చేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇన్కమ్ టాక్స్ ఆడిట్ విషయంలో వ్యాపారస్తులు పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారని, ఆడిట్ ని సరళతరం చేయాలని సూచించారు. కోట్లలో డిమాండ్స్ విధిస్తున్నారని, ఇది చాలామందికి పెను భారంగా మారిందని, వ్యాపారానికి తగ్గట్లు ఆడిట్ టాక్స్ మదింపు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్లు సత్యనారాయణ, పి.వి.రమణ, చార్టెడ్ అకౌంటెంట్లు, ఇన్కమ్ టాక్స్ ఆడిటర్లు, ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న చీఫ్ అడ్వైజర్ పఠాన్ షరీఫ్ ఖాన్

# కోర్కెలు తీర్చే నాగార్పమ్మ తల్లికి పూజలు

**సుండుపల్లె, మార్చి 02, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పెదినేనికాల్వ పంచాయతీ బండకాడ ఈడిగ పల్లెదగ్గర వెలిసి ఉన్న కోర్కెలు తీర్చే శ్రీ నగారపమ్మ తల్లి ఆలయంలో పూజారి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దూర ప్రాంతాల నుంచి పలువురు భక్తులు తమ కోర్కెలు తీర్చే తల్లి కి బోనాలను సమర్పించుకొంటారు. అమ్మవారికి ప్రతి ఆదివారం బేస్తవారం చిన్నపాటి తిరునాళ్ల లాగా భక్తులతో కిటికిటలాడుతుంది అమ్మవారి ఆశీస్సుల కోసం మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చుట్టుపక్కల మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందుతుంటారు.

# సౌర వెలుగుల... సూర్య ఘర్

**సుస్థిర ప్రగతికి సౌర విద్యుత్ తోడ్పాటు... గరిష్టంగా రూ. 78 వేలు ప్రభుత్వ రాయితీ**

**జిల్లాలో 20వేల గృహాలకు సోలార్ రూఫ్ టాప్ సిస్టం ఏర్పాటు లక్ష్యం**

**జిల్లాలో ఉన్న 59,392 ఎస్సీ, ఎస్టీ కేటగిరి విద్యుత్ వినియోగదారులకు ఉచితంగా రెండు కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్**

**ఆదర్శ సోలార్ గ్రామానికీ రూ.కోటి నిధులు**

సౌర విద్యుత్తును అందరికీ చేరువ చేసి సుస్థిర ప్రగతి సాధించాలన్న లక్ష్యంతో కేంద్రం సహకారంతో ఖీపీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజలీ యోజనఖి పథకాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి నెడ్ క్యాప్ మరియు ఏపీఎస్పీడీసీఎల్ ద్వారా ఈ కార్యక్రమ అమలుకు శ్రీకారం చుట్టింది. ఈ పథకం ద్వారా రాయితీలను కూడా ప్రభుత్వం అందిస్తోంది. ఈ పథకం కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి? రాయితీ ఎలా పొందాలి? అనే విషయాలపై అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు.

అన్నమయ్య జిల్లాలో వచ్చే మూడు సంవత్సరాలలో ఈ పథకం ద్వారా ఎస్సి ఎస్టీలు కాకుండా ఇతరులు 20వేల గృహాలకు సోలార్ రూఫ్ టాప్ సిస్టం ఏర్పాటు చేయడం లక్ష్యంగా నిర్దేశించుకుని జిల్లా యంత్రాంగం ముందుకు వెళుతోంది. ఇందుకు ఆసక్తిగల గృహ విద్యుత్ వినియోగదారులు ఈ పథకంలో వారి వివరాలను పీఎం సూర్యఘర్ పోర్టల్లో నమోదు చేసుకోవాలి. గృహ విద్యుత్ వినియోగదారులు ఈ పథకం ద్వారా సోలార్ రూఫ్ టాప్ సిస్టం ఏర్పాటు చేసుకున్న తర్వాత ఒక్కో ఇంటిపై ఒక్క కిలోవాట్‌కు రూ.30వేలు, 2 కిలోవాట్లకు రూ.60 వేలు, మూడు కిలోవాట్లకు గరిష్ఠంగా రూ.78 వేల చొప్పున ప్రభుత్వం రాయితీ ఇస్తోంది. అంటే 3 కిలోవాట్ల సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి రూ.1.45 లక్షలు ఖర్చయితే అందులో ప్రభుత్వం గరిష్ఠంగా రూ.78 వేలు భరిస్తుంది. మిగిలిన మొత్తాన్ని పూచీకత్తు అవసరం లేకుండా తక్కువ వడ్డీకే బ్యాంకుల ద్వారా లోన్లు పొందవచ్చు. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ కేటగిరి విద్యుత్ వినియోగదారులకు ఉచితంగా రెండు కిలోవాట్ సోలార్ సిస్టంను ఇంటిపై కప్పు మీద ఏర్పాటు చేయుటకు తగిన పాలసీని మరియు కార్యాచరణను రూపొందిస్తున్నారు.

2025 ఫిబ్రవరి ఒకటో తేదీన సంబేపల్లి మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించిన సందర్భంగా ఎస్సీ ఎస్టీ కేటగిరి వినియోగదారులకు సంబంధించి ఒక్కొక్కటి రెండు కిలో వాట్ సామర్థం చొప్పున నాలుగు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ (మొత్తం 8 కిలో వాట్స్) ను లాంఛనంగా ప్రారంభించారు. జిల్లాలో ఈ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా యంత్రాంగం ద్వారా ఇప్పటికే వేగంగా కార్యాచరణ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా 2025 ఫిబ్రవరి చివరి నాటికి జిల్లాలో ఉన్న 59,392 ఎస్సీ, ఎస్టీ కేటగిరి విద్యుత్ వినియోగదారులకు గాను 48,957 మందిని ఈ పథకంలో ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు రిజిస్టరు చేయడం జరిగింది. మిగిలిన 10,435 మంది వినియోగదారులను కూడా రిజిస్టర్ చేసే ప్రక్రియ వేగవంతంగా జరుగుతోంది. ఎస్సీ ఎస్టీ విద్యుత్ వినియోగదారులే కాకుండా ఇతరులు కూడా సుమారు 3713 మంది ఈ పథకంలో రిజిస్టర్ చేసుకోవడం జరిగింది. ఈ మేరకు మొత్తంగా జిల్లాలో 52,656 మంది ఈ పథకంలో ఇప్పటికే రిజిస్టర్ చేసుకున్నారు.

ఒక కిలో వాట్ సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ పలకల నుండి అంచనాల ప్రకారం రోజుకు నాలుగు యూనిట్ల విద్యుత్ తయారవుతుంది. అంటే నెలకు 120 యూనిట్ల విద్యుత్ తయారు చేయబడుతోంది. సోలార్ ద్వారా తయారయ్యే విద్యుత్ లో వినియోగదారుడు తన అవసరాలకి వాడుకుని మిగిలిన దానిని విద్యుత్ సంస్థకు పంపిణీ చేయడం వలన వినియోగదారుడికి ఒక యూనిట్ కి రూ.2.03 పైసలు చొప్పున ఆరు నెల లకు ఒకసారి సంస్థ నుండి చెల్లిస్తారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారుల గృహ పైకప్పుల పైన అమర్చిన సోలార్ రూఫ్ టాప్ సిస్టంకు ఒక చదరపు అడుగుకు నెలకు రూ.1.00 చెల్లిస్తారు.

### ఆదర్శ సోలార్ గ్రామములు

అన్నమయ్య జిల్లాలో ఆరు గ్రామాలను ఆదర్శ సోలార్ గ్రామాలుగా ప్రతిపాదించారు. అవి 1. చిన్నమండెం మండలం చిన్నమండెం గ్రామం 2. మదనపల్లి మండలం వలసపల్లి గ్రామం 3. మొలకలచెరువు మండలం మొలకలచెరువు గ్రామం 4. టి సుండుపల్లె మండలం టి సుండుపల్లె గ్రామం 5. కోడూరు మండలం గోపనపల్లె గ్రామం 6. కలికిరి మండలం కలికిరి గ్రామంపైన తెలిపిన గ్రామాలలో పథకాన్ని బాగా వినియోగించుకున్న ఒక గ్రామాన్ని ఆదర్శ సోలార్ గ్రామంగా ప్రకటించి ఒక కోటి రూపాయలు నిధులను మంజూరు చేయడం జరుగుతుంది. సదరు నిధులతో మరల ఆ గ్రామంలో ఇతర సమాజహితమైన పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి కొరకు ఉపయోగిస్తారు.

### ఆదా ఎంతంటే...

ఒక కిలోవాట్‌కు దాదాపు 120 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. అంటే ప్రస్తుత వినియోగం ప్రకారం నెలకు రూ.1000 కరెంట్ బిల్లు వస్తుంది. అదే సోలార్ వ్యవస్థ ఏర్పాటు వల్ల అయ్యే ఖర్చు రూ.338 మాత్రమే అవుతుంది. దీంతో సంవత్సరానికి రూ. 8వేలు ఆదా అవుతుంది. అదే నెలకు 240 యూనిట్లు వినియోగించే వారికైతే నెలకు రూ.2 వేల వరకు విద్యుత్ బిల్లు వస్తుందనుకుంటే, సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు వల్ల రూ.333 మాత్రమే ఖర్చవుతుంది. అలాగే 360 యూనిట్లు వినియోగించే వారికి ఏడాదికి రూ.32 వేలు వరకు ఆదా అవుతుందని ప్రభుత్వం చెబుతోంది.

### ఎవరికి ఎంత కెపాసిటీ?

నెలకు 150 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే వారికి 1 నుంచి 2 కిలోవాట్ల రూఫ్‌టాప్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవచ్చు. 150 నుంచి 300 యూనిట్లు చొప్పున వినియోగించే వారు 2 నుంచి 3 కిలోవాట్ల సామర్థం కలిగిన ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. 300 యూనిట్లకు పైబడి కరెంట్ ను వినియోగించే వారు మూడు కిలోవాట్, ఆ పైబడి సామర్థం కలిగిన సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. మూడు కిలోవాట్లకు మించి సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నా గరిష్ఠంగా రూ.78 వేలు మాత్రమే రాయితీగా చెల్లిస్తారు. మిగులు కరెంట్ ను కావాలంటే నెట్‌మీటరింగ్ ద్వారా విక్రయించుకోవచ్చు.

### కరెంట్ వాడకుంటే డబ్బులు వాపస్

ఒక్కసారి సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకున్న తర్వాత ఇంటి విద్యుత్ అవసరాలు తీర్చుకోవచ్చు. అయితే, ఈ పథకం ద్వారా మరో ప్రయోజనం కూడా ఉంది. అదేంటంటే, ఉచితంగా కేటాయించిన యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగించుకుంటే మిగిలిన కరెంట్‌కు డబ్బులు కూడా చెల్లిస్తారు. ఈ డాక్యుమెంట్స్ ఉండాలి ఆధార్ కార్డు, విద్యుత్ బిల్లు, రేషన్ కార్డు, మొబైల్ నెంబరు, బ్యాంకుఖాతా పాస్ బుక్, ఈమెయిల్ ఈ సోలార్ ప్యానెల్ అమర్చుకోవడానికి 35 గజాల స్థలం అవసరం.

### ఇలా దరఖాస్తు చేయండి!

ముందుగా పీఎం సూర్యఘర్ (pmsuryaghar.gov. in) పోర్టల్‌లో పేరును రిజిస్టర్ చేసుకోండి. ఇందుకోసం రా ష్ట్రం, విద్యుత్ సరఫరా చేసే కంపెనీని సెలెక్ట్ చేసుకోవాలి. ఆపై వారి విద్యుత్ కనెక్షన్ కన్స్యూమర్ నెంబరు, మొబైల్ నెం బరు, ఈమెయిల్ ఐడీని ఎంటర్ చేయండి. ఇప్పుడు కన్స్యూ మర్ నెంబర్, మొబైల్ నంబర్‌తో సైట్లో లాగిన్ అవ్వాలి. అక్కడ రూఫ్‌టా సోలార్ కోసం అప్లై చేసుకోవాలి. అప్లికేషన్ పూర్తి చేసి డిస్కమ్ నుంచి అనుమతులు వచ్చేవరకు వెయిట్ చేయాలి. అనుమతి వచ్చిన అనంతరం మీ డిస్కమ్‌లోని నమోదిత విక్రేతల నుంచి సోలార్ ప్లాంట్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఇన్‌స్టలేషన్ పూర్తయిన అనంతరం, ఆ ప్లాంట్ వివరాలను పోర్టల్‌లో సమర్పించి నెట్ మీటర్ కోసం అప్లై చేసుకోవాలి. నెట్ మీటర్‌ను ఇన్‌స్టాల్ చేశాక... డిస్కమ్ అధికారులు చెక్ చేస్తారు. అలాగే పోర్టల్ నుంచి కమిషనింగ్ సర్టిఫకేట్ ఇస్తారు. ఈ రిపోర్ట్ పొందిన అనంతరం మీ బ్యాంకు ఖాతా వివరాలతో పాటు క్యాన్సిల్డ్ చెక్‌ను పోర్టల్‌లో సబ్మిట్ చే యాలి. ఇలా చేస్తే 30 రోజుల్లోగా వారి ఖాతాలో రాయితీ జమ అవుతుంది.

## ఎస్సీ, ఎస్టీలకు వరం సూర్యఘర్ పథకం

మాలాంటి నిరుపేద ఎస్సీ ఎస్టీలకు సూర్య ఘర్ పథకం ఒక వరం లాంటిది. విద్యుత్తు వినియోగం వల్ల కరెంటు బిల్లు తడిసి మోపెడు అవుతోంది. వేసవిలో ఉక్కపోతకు విద్యుత్ వినియోగం పెరగడంతో యూనిట్ల సంఖ్య పెరిగి ఎక్కువ మొత్తంలో బిల్లు వచ్చేది. రైతు కూలీ గా ఉన్న నాకు ఇది ఎంతో ఆర్థిక భారం అయ్యేది. ఫిబ్రవరి 1న గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో... మా ఇంటి పైకప్పు లో రూ.1,21,600 విలువ గల రెండు కిలోవాట్ల సోలార్ పలకలు ఉచితంగా అమర్చారు. వీటి ద్వారా ఉచితంగా విద్యుత్తు వస్తోంది. సౌరఫలకాలు కూడా బాగా పనిచేస్తున్నాయి. మిగులు కరెంటును నేను అమ్ముకోవచ్చని అధికారులు తెలిపారు. సౌర పలకల ఖర్చు, విద్యుత్ బిల్లు ఆదాతో మా కుటుంబానికి ఆర్థికంగా లబ్ది కలిగించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు.

**: కొప్పుల ఆంజనేయులు, సంబేపల్లి.**



## అవసరానికి మించిన మిగులు సౌర విద్యుత్తుకు డబ్బులు చెల్లిస్తారు.



నివాస గృహాలు తమ సొంత విద్యుత్తును ఉత్పత్తి చేసుకునేందుకు వీలు కలుగుతుంది. ఈ పథకం 2 కిలో వాట్ సామర్థం వరకు ఉన్న వ్యవస్థకు సౌర యూనిట్ ఖర్చులో 60శాతం మరియు 2 నుండి 3కిలో వాట్ సామర్థం మధ్య ఉన్న వ్యవస్థలకు అదనపు ఖర్చులో 40 శాతం రాయితీని ప్రభుత్వం అందిస్తుంది. 3కిలోవాట్ లేదా అంతకన్నా ఎక్కువ ఉన్న సామర్థ్యానికి గరిష్టంగా రూ 78 వేలకు రాయితీని పరిమితం చేశారు. సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకున్న తర్వాత ఇంటి విద్యుత్ అవసరాలు తీర్చుకోవచ్చు. ఎస్సీ ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు రెండు కిలో వాట్ సామర్థం గల సోలార్ ఫలకాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. ఇతరులు వారి అవసరాన్ని బట్టి సోలార్ రూఫ్ టాప్ విద్యుత్తును ఏర్పాటు చేసుకోవచ్చు. సామర్థంలో ఉత్పత్తి అయిన విద్యుత్ వినియోగం పోగా మిగిలిన కరెంట్ కు డబ్బులు కూడా చెల్లిస్తారు. సౌకర్యం కలిగిన ప్రతి గృహ వినియోగదారులు ఇంటి పై కప్పు పై సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ పరికరాలను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ ప్రోత్సాహాన్ని, రాయితీని అందిపుచ్చుకొని లబ్ధి పొందే విధంగా జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది.

**: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**